శ్రీరస్తు.

రాజశేఖరవిలాసము

కవిసార్వభౌమ

కూచిమంచి తిమ్మకవి ప్రణీతము.



పబ్లిషరు:-


శ్రీ రామా బుక్ డిపో,

రాజమండ్రి.

శ్రీకృష్ణాముద్రాక్షరశాల రాజమండ్రి.

1934.

 (వెల 0-12-0





శ్రీరస్తు.

రాజశేఖరవిలాసము.

పీఠిక.

శ్రీనగజాతరద్యుతులు చెల్వమెఱుంగులుగా వియన్నదీ
ధ్వానము లెల్ల గర్జితకదంబముగా రజతాచలాంబరా
స్థాని వసించు శర్వజలదంబు కృపారసధార మీఱ మ
న్మానసబర్హి నెంతయు ఘనంబుగ సంతస మొందఁజేయుతన్. 1

చ. కరిముఖుఁ గన్నతల్లి శశిఖండవిభూషణుకూర్మిరాణి భూ
ధరవరు ముద్దుపట్టి నిజదాసగృహాంగణకల్పవల్లి కి
న్నరగరుడోరగాద్యమరనవ్యకిరీటమణిప్రభాతివి
స్ఫురితపదాబ్జ యాత్రిపురసుందరి మాకు నభీష్ట మిచ్చుతన్. 2

ఉ. వల్లవపల్లవాధరు లవారితభక్తినిబాలుఁడంచుఁ ద
న్నెల్లనఁ బిల్చి యెంతయును మేలగుక్రొవ్విరిబోళ్ళపంగ, తా
నొల్లక యల్ల కప్పికొని యుంచినబంతు లొసంగు మంచు భా
సిల్లుకుచంబు లంటుచు హసించు ముకుందుఁ డభీష్టమిచ్చుతన్. 3

గీ. కమలజార్చితమృదుపదకమల యైన
కమల మాయింట నేప్రొద్దు కడుముదమున
నిలిచి యభిలషితార్థముల్ గలుగఁ జేసి
చిరతరంబైనకృపను రక్షించుఁ గాత. 4

క. ఎంచఁ దగునంచతేజిని
జంచలగతి నెక్కు జాణ సరసిజగర్భుం
డంచితమతిచేఁ దానొన
రించుంగావుతను మాకుఁ బ్రేమన్ శుభముల్. 5

సీ. వేదాదివిద్యల వెలయించుపూఁబోఁడి ♦ నెఱి భక్తతతిఁ బ్రోచు నీలవేణి
యురుకవిత్వప్రౌఢియొసఁగూర్చుకల్యాణి ♦ మహనీయపుస్తకమహితపాణి
నిఖిలగీర్వాణవర్ణితసద్గుణశ్రేణి ♦ నిజలోచనప్రభాతర్జితైణి
ఘనతరోత్తుంగసైకతసన్నిభశ్రోణి ♦ రాజీవభవునిగారాబురాణి
తే. సమదపికవాణి యవ్వాణిసంతతంబు
మదిని దైవార రచియించు మత్ప్రబంధ
మరసి దుర్దోషరహితమౌనట్లుగాను
జిరకృపాస్ఫూర్తిఁ బరిపూర్తి చేయుఁగాత. 6
చ. పొలుపుగ నీశుకంఠమునఁ బూనినయట్టితపార మాలికల్
వలనుగఁ జూచి గొప్పలుగ పండినయుండ్రము లంచుభ్రాంతిలోఁ
పల జనియించి తుండమునఁ బట్టివశించి దివియంగఁ జూచు వి
ద్యలగురుఁ డేకదంతుఁడుముదంబున మత్కృతిఁ బ్రోచుఁగావుతన్. 7
చ. రవి శశి భౌమ సౌమ్య సురరాడ్గురు భార్గవ మంద రాహు కే
తువు లనఁ బేరుఁగల్గి యలతోయజగర్భసురేంద్రముఖ్య లా
దివిజుల కెల్లకోరిక లతిస్థిరమానసులై యొసంగుచున్
భువిని బ్రసిద్ధులైనగ్రహముల్ మముఁ బ్రోతురు నావుతంగృపన్. 8
సీ. కచశైవలంబులఁ గటిసైకతంబుల ♦ గొమరారువక్షోజకోకములను
లాలితబాహుమృణాళనాళంబుల ♦ నిరుపమలోచనేందీవరములఁ
గమనీయతరపాదకహ్లారదళముల ♦ మానైన దరహాసఫేనములను
బంధురకరతల సంకేరుహంబుల ♦ వరవళి వీచికావ్రాతములను
తే. భాసిలుచు నుండు గిరిజావిలాససరసి
నమరఁ గ్రీడించుగిరిశహంసము మదీయ
దురితనీరంబు దిగనాడి నెరిని సుకృత
దుగ్ధములఁ గైకొనెడుఁగాతఁ దూర్ణగతిని.
సీ. ఆశాంతవిదితపుణ్యశ్లోకు వాల్మీకు ♦ నఖిలశాస్త్రాగమాభ్యాసు వ్యాసు
భాసురకవితాప్రభవభూతిఁ భవభూతిఁ ♦ జారుతరాతియశోరుఁ జోరు
వీరారిభుజగమయూరు మయూరుని ♦ బంధురలవప్రవ్వబాణు బాణు
నసమవిద్వన్మనోహర్షుని శ్రీహర్షు ♦ సారవాక్యక్రియాశ్లాఘు మాఘు
తే. కలితవిద్యాసముల్లాసుఁ గాళిదాసు
బుధజనానందకరముఖాంభోజు భోజు

మఱియు గీర్వాణకావ్యనిర్మాణచతురు
లగురవీందుప్రిలఁ బ్రార్థింతు నగణితముగ. 10

మ. రమణన్ నన్నయభట్టుఁ దిక్కమఖి నెఱ్ఱాప్రెగడ న్భాస్కరుం
గ్రమ మింపొందఁగఁ బోతనార్యుని లోకఖ్యాతు దౌతిమ్మపూ
డమరేశున్ ఘను భీమసత్కవిని దక్ష్యంబొప్ప శ్రీనాథము
ఖ్యమహాంధ్రాంచితకావ్యకల్పకుల నేఁ బ్రార్థింతు నెల్లప్పుడున్. 11

సీ. గురుతరకౌండిన్యగోత్రవిఖ్యాతుండు ♦ బయ్యనామాత్యుఁ డేధవ్యతాత
నిరతాన్నదానవర్ణితయశస్సాంద్రుండు ♦ తిమ్మనసచివుఁ డేధీరుతండ్రి
ఘనులు జగ్గనయు సింగన్నయు నరసన్న ♦ యనఁ మువ్వ రేమంత్రియనుఁగుదమ్ము
లలరఁ దిమ్మన్న రాజన్న జగ్గన్నయు ♦ సూరన్న యేమంత్రిసుతవరేణ్యు

తే. లానర వీరమ పాప మేఘునివిసహజ
లతిపతివ్రత లక్ష్మి యేచతురురాణి
యట్టిశ్రీకూచిమంచి వంశాబ్ధివిధుని
మజ్జనకు నల గంగనామాత్యుఁ దలఁతు. 12

క. ఛందమునుం గావ్యాదుల
చందము నింపైన నెఱుఁగ సతతము విద్వ
ద్బృందంబులకృపఁ గవితా
సందర్భం బొగి నొనర్తు సాహసవృత్తిన్. 13

చ. ఎనయఁ బ్రసూనదామ మెవరేక్రియఁ గూర్చిన నందుఁ గల్గువా
సనలకుఁ గాదు మానవులు సంతతమందుదు రుర్వి నట్టిపా
వనతరశంభుభక్తి యనువాసనకు న్మది మెచ్చి మత్కృతిం
గనుఁగొని తప్పు లెన్నక తగం గరుణింపుఁడు సత్కవీశ్వరుల్. 14

వ. అని నిఖిలవిబుధ వినుతిం గావించి మఱియు నిష్టదేవతా ప్రార్థనంబు
జేసెద.

సీ. శ్రీమద్గిరీంద్రజా చిత్తసరోహంస ♦ హంససహస్రదివ్య ప్రతాప
తాపసానేక సంతత రక్షణాధ్యక్ష ♦ యక్షేశసఖ దక్షయాగహరణ
రణరంగరిపుదాళ రజతాచలనివాస ♦ వాసవార్చితపాద వనజయుగళ
గళమూలభూషణ లలితహాలాహల ♦ హలధరానుజసన్నుతార్జునాంగ

తే. యంగసంభూతమథన సత్యప్రచార
చారణామరపోషణ సతతవిభవ

భవ విరూపాక్ష యోగిహృత్పద్మపీఠ
పీఠపురికుక్కుటేశ కిల్బిషవినాశ. 16

—♦ సర్వలఘుసీసము. ♦—

తరుణశశిధరణ సువితరణ భయహరణకర ♦ యరుణ సరసిరుహాభచరణయుగళ
మదనమదమథన ఘనకదనతలవిజయ ♦ గిరివదన జగదవన కరివదనజనక
వనజభవదమన పురదనుజకులశమన ముని ♦ మనుజసురవరద ప్రతిదినవిలసిత
బహుళతరవిభవ రిపుగహనదవదహన పటు ♦ విహగపతిగమననుత మహితచరిత
ధరణిరథ తరణిశతసదృశ హారత్రినయన
గరళగళ ధనదసఖ శుభద గగనచికుర
వరసుగుణనికర మృదుహృదయ శరధిశరధి
యురగవరభరధరణరపరమపురుషగిరిశ. 17

క. దుర్గాధినాథ దివిజని
వర్గార్చితమృదులపాద వనరుహయుగళా
గర్గాదిమునిసన్నుత
భర్గా శ్రీకుక్కుటేశ భవ్యవిలాసా. 18

చ. విను మఖిలేశ మర్త్యులకు వేడుకఁ గావ్య మొసంగి ధాత్రిపై
నొనరఁగ సౌఖ్యసంపదల నుద్ధతులై సుకవీంద్రు లుందురా
నికనికవంద్య నీ విహపరంబుల సౌఖ్య మొసంగుసామి వం
చును మది నెంచి నీకు సరసుల్ విని మెచ్చఁ బ్రబంధ మిచ్చెదన్. 19

ఆ. తప్పు లున్నయెడల నొప్పులుగా నెంచి
పూని కావ్య మొనరఁ బూర్తి చేసి
కరుణమీఱ మాకుఁ గామితార్థములెల్ల
ఘనత నొసఁగి యేలుకొను గిరీశ. 20

క. అని విన్నవించి యాతని
ఘనతరకరుణావిశేష గౌరవమున నే
నొనరించెద నవ్విభునకు
జను లెల్లను బొగడఁదగిన షష్ఠ్యంతంబుల్. 21

క. ధీరునకు భక్తజనమం
దారునకు సురారిమదవిదారునకు మహో

దారునకు నఖిలజగదా
ధారునకు నఘౌఘవారిదసమీరునకున్. 22

క. సోమునకు రజతభూధర
ధామునకు నుదంచితాహిదామునకు నయో
ద్దామునకుఁ బ్రకటసద్గుణ
ధామునకున్ మౌళినిహితధామున కెలమిన్. 23

క. భవునకు శోషితసరసిజ
భవునకు నగణితలసద్విభవునకు గౌరీ
ధవునకు వృషభేశ్వరసైం
ధవునకు గిరిబాంధవునకు ధవళాంగునకున్. 24

క. శూలికి విమలదయాసం
శీలికి గజదైత్యచర్మచేలికిఁ బురని
ర్మూలికిఁ బరిపాలితదివి
జాళికి నతహృత్సరోరుహాళికి భక్తిన్. 25

క. స్థాణునకు నురుచతుర్భుజ
బాణునకు జితప్రసూనబాణునకు బుధ
త్రాణునకు నిరతపోషి
బాణునకున్ సత్యవాక్యపారీణునకున్. 26


క. నరకిన్నర విద్యాధర
గరుడోరగ సిద్ధసాధ్య గంధర్వసురా
సురపూజిత చరణునకును
హరిణాంకనిభప్రభాంశుఁ డగుపశుపతికిన్. 27

క. భృంగిరిటి నాట్యరతునకు
సంగరవిజయునకుఁ బాణిసారంగునకున్
గంగాధరునకు నబ్ధిని
షంగున కుర్వీరథునకు జగదధిపతికిన్. 28

క. యక్షాధీశ్వర సఖునకు
నక్షీణలసత్కృపాకటాక్షునకు గజా
ధ్యక్షప్రియునకు విదళిత
దక్షాధ్వరునకును ధర్మతాత్పర్యునకున్. 29

క. హరునకు గాంచనధరణీ
ధరకోదండునకు మృత్యుదర్పహరునకీ
శ్వరునకుఁ బీఠాపురమం
దిలకుక్కుటలింగమునకు దివ్యాంగునకున్. 30

వ. అనంతసాష్టాంగదండప్రణామంబులు సమర్పించి యద్దేవతాసార్వ
భౌమునకు నంకితంబుగఁ దత్కృపాతిశయమున నాయొనర్పం
బూనినయట్టి రాజశేఖరవిలాసంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.







కథారంభము.

ఉ. శ్రీకరలీలఁ దొల్లి మునిసింహు లనేకులు నైమిశాటవిం
బ్రాకటరీతి సూతుఁ గని పల్మఱుఁ బ్రార్థనఁ జేసి యెవ్విధన్
లోకమునందు యోగిజనలోలుఁ డుమాపతి తత్కథావళుల్
చేకొని పల్కెనన్ వినినఁ జేకుఱు సౌఖ్యము లెట్టివారికిన్. 32

సీ. అసమాన ఘోరదుఃఖారణ్యములకుఁ బ్ర ♦ జ్వలితాగ్నికీలలు శంభుకథలు
ఘనతరాఘౌఘాంధకారంబునకు లస ♦ జ్జలజాప్తబింబముల్ శంభుకథలు
గాఢామితోగ్రదుష్కర్మోరగములకు ♦ సమదమయూరముల్ శంభుకథలు
అపమృత్యుముఖ్య దోషాంభోధరములకు ♦ జంఝానిలంబులు శంభుకథలు

తే. సజ్జనస్తోత్రపాత్రముల్ శంభుకథలు
సకలసంపత్కరంబులు శంభుకథలు
శాశ్వతైశ్వర్యయుక్తముల్ శంభుకథలు
సవనఫలదాయకంబులు శంభుకథలు. 33

తే. గిరిశకథలందు నీవు నేర్పరివి మున్ను
శంభునకు వేశ్యగాఁ బ్రియుసతి నొసంగి
యతనికారుణ్యమునకుఁ బాత్రత వహించి
నట్టిమనుజేంద్రుకథఁ దెల్పవయ్య మాకు 34

క. అనవుడు సూతుఁడు మునులం
గనుఁగొని వెస నిట్టులనియె గౌరీశుకథల్
వినిపించెద నని పూనఁగ
జనులకుఁ దరమగునె యోగిసంఘములారా? 35

శా. వాణీశామరవల్లభాదు లగుగీర్వాణుల్ నిజంబొప్ప న
య్యేణాంకార్ధవిభూషణుం దెలియఁగా నింతేనియుం జాల రీ
క్షోణిన్ మానవుఁ డెట్లు నేర్చు దృఢభక్తులు గొందఱాచక్రభృ
ద్ప్రాణుం గాంతురు సత్కథావళులు నిత్యంబుం బ్రశంసించుచున్. 36

క. ఘనుఁ డగుపినాకిచరితలు
వినయవివేకజ్ఞుఁ డగుచు విలసిల్లెడునా

తునికిం దెలిసినవిధమునఁ
బనివడి యితరులకుఁ దెలియఁబడు నెట్లనన్. 37

క. ఘనశైలంబులు ముంచెడు
వననిధిలో నోడ నిలిపి వడి నీదెడు మ
ర్త్యనికరణి భక్తియను నా
వను గిరిశకథాసుధార్ణవం బీఁదఁదగున్. 38

తే. అట్లు గావున నతనిపాదాబ్జయుగము
భక్తితోడుత మది నిల్పి ప్రకటగతిని
మీర లడిగినకథ లెల్లఁ గోరికలర
నెఱుఁగఁ బలికెద విను డని యిట్టులనియె. 39

క. శ్రీకరమై రిపుజనహృ
ద్భీకరమై త్రిభువనప్రథిత శివమతర
త్నాకరమై యనవరతశు
భాకరమై సింధుకటక మనుపురి వెలయున్. 40

మ. శశికాంతోపల జాలనిర్మిత మహాసౌధాగ్ర భాగోల్లస
ద్విశదాబ్జారిముఖీ జనాంచితముఖా విర్భూతమందస్మితా
తిశయప్రస్ఫుటకౌముదీ ముదితహృద్దేశాని శోర్యచ్ఛకో
రశకుంతావళి నై తనర్చుఁ జెలువారన్ దత్పురం బెంతయున్. 41

చ. అరయఁగ నప్పురిం గనకహర్మ్యతలంబులఁ గేళిసల్పు సుం
దరులయొయారముల్ గని ముదంబున నచ్చరలెల్ల మెచ్చి భా
సురగతిఁ గాన్కలంపిన ప్రసూనపుదండ లనంగ నెల్లెడం
దఱచుగ రత్నతోరణకదంబము లందము మీఱు నెప్పుడున్. 43

మ. లలనల్ తత్పురిసౌధవీధులను డోలాకేళిచే నుండి తా
రల బాలార్కుని మింటఁ జూచి తమపాదాబ్జద్యుతిం బోలఁదాయ
గల కెందమ్మియటంచుఁ బాదములఁ ద్రొక్కన్ దంతిముల్ రాలియ
ల్లలరెంగాదె సహస్రపాదుఁ డన పే రావాసరస్వామికిన్. 43

తే. నాగరులు మేనఁదిననవ్యచంర
నాగరుల సౌభానిలం బానుచున్న
చంచరీకాళులో యనుసరణిఁ బొదలుఁ
బురివితానాంచలాంచిత సురపమణులు.

చ. మరకతరత్న సంఘటితమానిత దివ్యకదంబశాలకాం
తరముల నుండి వే వెడలు ధ్వనసారపుధూమధూమముల్
పరువడిఁ జూచి నీలఘన పంక్తు లటంచు నటించు నెంతయున్
గుఱుతుగ మేదినీస్థలిని గోర్కెలచే శిఖిసమూహముల్. 45

మ. నెగ యవ్వీటను గోటచాటుఁ జనుచో నీ టొప్ప సరోరుపమో
జ్జ్వలపంకేరుహ నాగరత్నరుచివ్యాప్తిం బ్రకాశించుని
వ్వలి చెంతన్ బరఘాంతరాంబుజతతుల్ వ్యాకోచభావంబుచే
నలరుం బున్నను తేఁటి తన్మణిరుచులు హంసాళులన్ భ్రాంతిచేన్. 46

ఉ. గట్టిగ వెండిబంగరపుఁగట్టులె యిల్లను విల్లుఁ గాఁగఁ జే
పట్టియు బిక్షఁ దిరుగుభర్గుని దేటివిభూతియంచుఁ బె
న్గట్టుల మించువిత్తములఁ గ్రిక్కన విచ్చము చేయుచుందుర
ప్పట్టణమర్త్యసంఘములు భవ్యవిభూతిఁ జెలంగి యెప్పుడున్. 47


క. వేడుక నజుతో వాదం
బాడఁ బులకితాంగు లగుదు రాపురిలోనం
బాడబులు దురితజలనిధి
బాడబు లని జగములెల్లఁ బ్రస్తుతిసేయన్. 49

క. మారుని యాకారముఁ బలు
మాఱును గరసించు రాకుమారులు వీటన్
మాఱెందు లేక వడిఁ బరి
మఱుతు రరివరులఁ దృణముమాఱుగ నెపుడున్. 49

క. ధనదుఁ డను పేరుమాత్రము
తన కబ్బెంగాక పిలిచి ధన మెవ్వరికి
చ్చెను యక్షుఁ డంచు నెంచుచు
ధన మిత్తురు బుధులఁ బిలిచి తత్పురివైశ్యులు. 50

క. ధరణీసురాంఘ్రిసేవా
నిరతులు శ్రీకంఠభక్తి నిపుణులు రిపుసం
జరసముద యహార్యశౌర్యులు
సురుచిరయశు లందుఁ గలుగుశూద్రజనంబులు. 51

సీ. వలనొప్ప నిదండ వలె నింతి వా కన్న ♦ దండ గావలె నేని యుండు కొనుము
కనుగొనియెద బంతు లానర ని మ్మెపు ♦ దన్న గోరంటబంతులఁ గోరుకొనుఁడు



మారుబేరము లింక మా కె ట్లమరు నన్న ♦ మరుమాట మేలగు మాయెడలను
ననుమోవిచివురునకు వెల యెం తెన్నఁ ♦ బ్రియ మంచు దీనికిఁ బెనఁగఁదగునె
తే. యనుచు దముఁ జేరి నెఱదంటతనము మీఱఁ
బలుకునల కోడెకాండ్రకు బ్రతివచనము
లొసఁగుచును బువ్వులమ్ముచు నందరందు
నందముగ నెప్పుడుఁ గొందఱిందుముఖులు. 52

సీ. అలకంబు లలరించి తిలకంబులాగి ఫాల ♦ ఫలకంబులను ముద్దుగులుక దిద్ది
యందంబు లగుమంచిగందంబు లెక్కఁడా ♦ నందంబుతో గుబ్బలందు నలఁది
సింగారముగ మేల్మిబంగారుతొడవులు ♦ పొంగారువేడ్కఁ జేఁ బూనఁగ దాల్చి
బలుసైనవిలునచేఁ జలుసైనసన్నంపు ♦ వలుపలు రంగులు వారఁ గట్టి
తే. యంగభవకేళిఁ గోరి డాయంగ వచ్చు
వల్లవులమానసంబులు పల్లవింపఁ
బొందుమీఱంగ విహరించుచుండ్రెపుడు
వారకామిను లందు నవారితముగ. 53

శా. శుంభద్విక్రమరూఢిచే బలుమలుల్ శోభం బ్రకాశించున
జ్జంభద్వేషణుచేతిప్రజ్రమునరుల్ శలకించి చంచత్కృపా
రంభుం డావిభుచెంతఁజేరినమహీంధ్రశ్రేణు లన్నెక్కువడిల్
గుంభీంద్రంబులు గల్గియుండు నెపుడుల్ గోటానకోట్లప్పురిల్. 54

చ. గుఱుతుగ నప్పురిం గలుగు ఘోటుబసంఘముతోడ నెంతయుల్
బరువిడ నోడి వేగ హరిణంబులు వాయునిశాధినాథ శం
కరులను జేరి గ్రాన నధికం బగువైరము దీర్పలేక యా
కరణిన యుండెఁ దథ్య మిది కాదన వానిన నట్లు లేటికిల్. 55

తే. రాజహంస ప్రిభలచేత రాత్రి పగలు
కుముదకమలాళి హెచ్చుచుఁ గొమరుజూప
రాజహంసప్రతతులచే రమ్యమైన
సరసు లలరారు నచ్చోట సరసు లలర. 56

సీ. ఆసదృశఫలపల్ల వాహారలాలస ♦ శుకపికాదివిహంగ శోభితములు
చంచత్ప్రసూన నిష్యందనమ్మరందాబ్ధి ♦ నందితసుందరేందిందిరములు
సతతవిలాస సంచారనారీ జన ♦ రమణీయగీత విరాజితములు
సకలశ్రిమాసశోభకభూరి బస్తార ♦ మానితచ్ఛాయా సమన్వితములు.

తే. వకుళ సహకారచంపకా శ్వత్థపూగ
నారికేళ కపిత్థజంబీరపనస
కేతకీబిల్వముఖ్యభూజాతయుతము
లున్నతములొప్పు నప్పురియుపవనములు. 57

సీ. లలి బృహస్పతు లందు నలరు విప్రశ్రేష్ఠము ♦ లెన్నఁగ కల్పకము లందుఁ దరువులెల్ల
గామధేనువు లందుఁ గల గోగణములెల్లఁ ♦ బొసఁగ నచ్చరలందుఁ బువ్వుబోండ్లు
నలనొప్పు నుచ్చైశ్శ్రవంబు లందు హయంబు ♦ లైరావణము లందు వారణములు
గంధర్వవరు లందు గాయగానీకంబు ♦ లల వైజయంతు లందుల గృహంబు
తే. లభవనామజపంబె యం దమ్మతసేవ
గాఁగ సురలోకసుక మందె కల్గియుండు
రాజజంభారి ధళ్యాణ రాయవిభుఁడు
కరుణఁ బాలించు తత్సింధుకటకమునను. 58

సీ. ఆడఁడు స్వప్నంబులందైన నెప్పుడు ♦ పాటిఁ దప్పి యసత్యభాషణములు
చూడఁ డొక్కఁడనైన సురుచిరసౌందర్య ♦ వరవధూజనముఖపద్మములను
వీడఁ డెంతటి యవివేకచిత్తులనైన ♦ శరణు వేఁడినభీతజనవితతుల
నోడఁ డత్యుగ్రరణోర్వీస్థలులనైనఁ ♦ జలితుఁ డైశాత్రవసంఘములకు
తే. నతఁడు రాజేంద్రమాత్రు, డేమతిదలంప
నర్థిదారిద్ర్యతిమిరార్కుఁ డమితయశుఁడు
భవ్య శివదేవరాయ భూపాలసుతుఁడు
భూరివిభవుండు ధళ్యాణభూపవుండు. 59

తే. ధర్మగుణకాండములె చాలఁ దనకుఁ దోడు
గాఁగ నరులను రక్షించు గణన లేక
ధర్మగుణకాండములె చాలఁ దనకుఁ దోడు
గాఁగ నరులను శిక్షించు గణన లేక. 60

సీ. అలచందురునియందు గలకందుఁ గని ముందు ♦ పలుచందముల నింద లలి నొనర్చి
ఘనలీలలను శూలిగళమూలమున నీల ♦ మును బోలురుచిజాలము మవహసించి
తగ సీరి పైభూరి తిరహారి యగుచీరఁ ♦ గని సారెకును గేరి వినుతిమీటి
పికవాణి యగువాణి పృథువేణి గలపోడి ♦ మిని జాణతనమున మించివాఁడి
తే. కుందమందారవిశదారవిందచంద
నేందుమణిహార తారకాహీరవార

మాలఁ దిరస్కృతి యొనరించుఁ జలముమిగుల
నగుసతోడుత నమ్మహీవరుఁ కీర్తి. 61

సీ. కోరినయప్పుడే కురియును వర్షంబు ♦ భూమి ఫలించు సద్భూతముగాఁగ
మొదవులు పాలిచ్చు మూఁడువేళలయందు ♦ విడువక కాచును వృక్షతతులు
నెరి నపమృత్యువు నెటులఁగ రెవ్వారైనఁ ♦ బోరరు గ్రహబాధలు సోఁకు టరిది
జలతృణోపేతమై విలసిల్లు ధారుణి ♦ నిత్యోత్సవము లొప్పు నిఖిలదిశల
తే. జనులు కలనైనఁ గలహంబుఁ గనుట లేదు
జాతిభేదంబు దప్పక జరుగుచుండు
జలరుహాప్తాన్వయాంభోధిచంద్రుఁ డగుచుఁ
దనరుభళ్ళాణవిభుఁ డేలు ధరణియందు. 62

తే. సతతపుణ్యవ్రతలు వతికి గుణోన్నతలు పతికి
హిత లశేషజగజ్జనుతలు భాగ్య
వతులు రూపున మాఱటరతులు సుమతులు
లతులసౌజన్యయుత లిర్వ గతనిసతులు. 68

ఆ. వారిలోన నగ్రవనజాక్షి చల్లాంబ
మఱియుఁ బిన్నపొలతిఁ మల్లికాంబ
సవతు లెరుసు లేక సతతంబు మెలగుచు
సవతు లేక యుండ్రి సమ్మదమున. 64

సీ. కమనీయమేఖలా ఘటితభూరితంబ ♦ పోషితయశేష సద్బుధకుటుంబ
సుందరాస్యప్రభా నిందిత శశిబింబ ♦ మధురోష్ఠవిలాసిత మహితబింబ
చికురకోమలకాంతి జితమత్తరోలంబ ♦ కేవలతర కరుణావలంబ
యానావధాన ప్రహర్షిత కాదంబ ♦ నిఖిలపాపౌఘావనీధ్రకంబ
తే. గురుజనానంద కరలసద్గుణకదంబ
సేవకాభీష్టఫలద ప్రసిద్ధసాంబ
శివ చరణ భక్తివాసనాంచిత కదంబ
సతత సత్యవ్రతాలంబ చల్లమాంబ. 65

శా. ఆ చల్లాంబవిలాసవైఖరుల భాషాధీశ భోగీశులున్
వాచాప్రౌఢిని బల్కఁజాలరల గీర్వాణాబ్జపత్రాక్షులుం
దాచెల్వం బొకయింతయుం గలుగ దిల్లెనట్టి యాలేమతో
భూచక్రంబున గల్గు నిందుముఖులం బోల్పంగ నీ డౌదురే? 66

ఉ. ఇప్పటిభక్తిమార్గము నరేశ్వర? చిత్తమునందు నెప్పుడుం
దప్పక నిల్పఁజాలుదువె? తద్విధ మెంతయు దుర్లభంబు
కెప్పగిదిం బొసంగు? వసుధేశ్వరు డెక్కడ; చెప్పఁజోద్యమై
యొప్పుపవిత్రంబు లెక్కడ? మనోభవరూప! యెఱుంగఁ బల్కఁగన్.

క. ఇచ్చెద రనుచోటికిఁ గడు
వచ్చెద రార్యులు చెలంగువారికిఁ గృపతో
నిచ్చలుఁ గలుగుపదార్థము
లొచ్చెం బించుకయు లేకయొసఁగఁ దలయున్. 108

ఉ. అరయఁబవిత్రునైనఁ సతినైన దనూభవుఁడైనఁ గాంచనా
గారములైన జెల్వమగు కాయ మొకించుకఁ గోరియైన యా
ధారుణినైన నిట్టిసబహుం బొనరించినచోట నేటుగాఁ
గోరిక యెంతలే దనక గొబ్బున నీవలయున్ బుధాళికిన్. 109

చ. ఘనులరు దెంచి యీఁ దరము గానిపదార్థము లాసతోడఁ గో
రినయెడ నీయజాలక ధరిత్రిపయి న్నగుబాటుఁ జెందుకం
టెను విను భూవరా? మునుపటింబలె నూరక మేరతో వసిం
చిననదియె మేలుసుమ్ము శశిశేఖరు నెమ్మదిఁ బూజసేయుచున్. 110

క. అదియును గాకొక యెడ గురు
వదలి వెనక శిష్యవరుఁడు పవిత్రభంగముచేఁ
బొదలినయప్పు డొకించుకఁ
గొదునంటుఁజుమీ! తలంప గురునాధునకున్. 111

ఉ. నావుఁడు రాజశేఖరుఁడు నవ్వులరన్ గురుఁ జూచి పల్కెనో
దేవ! భవత్ప్రసాదమున ధీరత మీఱఁగఁ దద్వ్రతంబు పృ
థ్వీవరులెల్ల నెన్నఁగను వేడ్క నొనర్చెద సంశయంబు మీ
భావమునందు నిల్పక కృపామతి నానతియీవె శీఘ్రతన్. 112

మ. అరవిందోదరతుల్య పుణ్యయుత కార్యారంభ సంరంభవి
స్ఫురితాకీర్ణదృఢాంతరంగ మితరంబుల్ గోరుటలు నేర్చునే?
చిరగీర్వాణతరంగిణీవిమలవీచీజాలలీలానిరం
తరసంతోషిత రాజహంస మిరవొందం జేరునే వాఁగులన్?. 113

వ. అదియునుంగాక.

సీ. సతి నమ్మి మును హరిశ్చంద్రభూనాథుండు ♦ సత్యంబు నిలుపఁడే జగ మెఱుఁగ
దనతండ్రి మాటఁ దప్పక హరించి ♦ రాజ్యంబు వదలడే రాఘవుండు?
శిబిచక్రవర్తి వాసిగఁ దొల్లి డేగకుఁ ♦ గొనికొని దేహంబు గోసియీఁడె?
ఘనత మీఱఁ బరోపకారార్థము దధీచి ♦ తా నస్థు లొసఁగఁడే తనువు విడిచి?
తే. వారలెల్లను బృథ్వి నున్నారె యిపుడు?
సలలితం బగుప్రఖ్యాతి వెలసెఁగాక
వినుము గురునాథ! యిఁక పెక్కులనఁగ నేడు
కటులసత్కీర్తి నిలిపెద నవనియందు. 115

చ. జలనిధు లింకినన్ ధరణి జంద్రుఁడు గ్రుంకిన వేద జంకినన్
జలజలమంచుఁ జుక్కలు కృశం బయి డుల్లిన భూమి క్రుంగినం
గులగిరులెల్లఁ బెల్లగిలి కూలిన దిక్కరు లోలి మ్రొగ్గినం
బొలుపుగ నీవ్రతంబు పరిపూర్తి యొనర్తు శివుండు మెచ్చఁగన్. 116

వ. మహాత్మా! మీయనుగ్రహంబువలన మన్మానసంబు సంతోషించుచున్నయది మీరిందులకు సంశయింపక శీఘ్రం బానతీయ వలయు నని ప్రార్థించిన.

తే. అన్నివిధముల నీమది సెన్ని చూచి
గట్టిగా గుఱి నిలుపఁగలట్టులైన
భూమిపాలక; మాచేతిభూతి యంది
భూతనాథుని మెప్పింపు ఖ్యాతిమీఱ. 118

క. కరుణారస పూరితహృ
త్సరసిజుఁడై యపుడు గురుఁడు జనపతి నాసటన్
సరగున భూతి యొకించుక
తిరముగ నిడి యాజ్ఞ యొసఁగ దినకరకులుఁడున్. 119

క. శరణార్థి యగుచు శిరమున
గురుపదతీర్థంబుఁ జల్లుకొని సద్భక్తిం
బరివర్ణించుచు నాయ్యన
మరలెం బురి కతికసంభ్రమం బలరారన్. 120

ఉ. అంతఁ గొలంతి లేక బల మంతయుఁ జెంత నదంతవాజులన్
దంతుల నెక్కి యెంతయు నితాంజవంబున నంతకంతకుం
బంతముమీఱ నింతలుగ బంతులుసాగి యొకంత రాఁగ భూ
కాంతుఁడు పొచ్చె నప్పురము కాంతలు సేసలఁ జల్లుచుండగన్. 121

చ. అలికులవేణు లెల్ల మణిహారక్త్రిశలంబుల నిల్పి చెల్వుగాఁ
గళావళి వాణిముత్తెములు గాఢముగాఁ బయిఁ జల్ల నప్పుడ
జ్జలజహితాన్వయుం డలరెఁ జారుతరంబుగఁ దారకాగణం
బులు బలుదుక్కులం గొలువఁ బొల్పగు వల్లవిచంద్రుఁడో యనన్

తే. రమణఁ దళుకొత్తు మేదినీరమణునకును
బసిఁడిపళ్ళెరములను దీపముల నుంచి
రమణు లతనికి కంఠహారము లనఁగ
నిచ్చ నలరుచు నారతు లిచ్చి రపుడు. 123

తే. ఇందుకాంతావళులభావ మెల్ల గలుగ
రా జుదయపర్వతమునుఁ జేరంగ నెఱిఁగె
నిందుఁ గాంతావళులభావ మెల్లఁ గరఁగ
గా జుదయపర్వతమును జేరంగ నెఱిఁగె 124

వ. ఈచందంబునఁ బౌరసుందరీసందోహం బమందం బగు నానందంబు
డెందంబులం గ్రిందుకొన నదండ పయిం దొలంగించెను కుం
దాది సుమబృందంబుల గంధంబులు పొందుగా హృదయార
విందంబునకు విందొనర్ప వందిమాగధు లు ముందరసందడిగొని
వినుతింప దివ్యదుందుభినాదంబులు చెలంగఁ గందర్పసుందరుం
డగు నవ్వసుధరాపురందరుండు మందహాసం బొదవ నిజమంది
రంబుం బ్రవేశించి తన యిందుముఖులుం దానును సుఖంబున
వసించె నంత. 125

మ. సరసీజోద్భవకుక్షి నారకుఁడు సుపత్త్రీమణిం బ్రేమతోఁ
గర మింపొంద నలంకరించుటకు వేగం గాంచి తా నీటిలోఁ
బరగన్ ముంచినయట్టి మేల్మి యగుబల్పం గారపుంబూదె య
ప్పరశిన్ భానుఁడు పశ్చిమాంబుధిజలక్రీడం గ్రుంకె నక్కవ్మైడిన్

తే. తాజు కువలయము మలరింప రాఁ దలంచు
కెంచి సమయాధికారి గట్టించినట్టి
భవ్యకహ్లారతోరణపంక్తి యనఁగ
సాంద్రవ్యరాగము సిలసిల్లె సాంద్రముగను. 127

మ. గురుపత్నిన్ వలియించుదోషహితుఁ గన్గొనాదటంచున్ సుధా
కరు రాకన్ మది నెంచి పద్మిని సుమకర్ణంబుం కడు న్వంచె న

ట్లరయం బుణ్యవధూమణుల్ ధరణి నత్యంతోగ్రదోషాత్మనిక్
సరవి స్నానవ న్నొల్లకుంచురుకదా చర్చింప నెంతేనియుక్. 128

సీ. విటులపై మదనుండు వెడలుచో దిక్కులఁ ♦ గ్రమ్మపికాళిసంఘమ్మనంగ
మిగుల నిశాకాంత మేలుసుం గిడుకొన్న ♦ లాలితనీలచేలం బనంగ
బద్మబాంధవునితోఁ బసి వర్తించువా ♦ • సరలక్ష్మిఘనదుర్యశంబనంగ
నజుఁడు విష్ణుపదంబు నమరఁ బూజించినఁ ♦ బఁగునిందీవరప్రితతి యనఁగ
తే. నవనిఁ దము నెందుఁ జొరనీక దవిలెనంచుఁ
దపనుఁడపరాబ్ధిఁ బడెనింకదా గనేల
యనుచు గిరిగుహాలయందుండి యొసరవెడలు
కలుషతతి యనఁబర్వె దిక్కులఁదమంబు. 129

తే. పేర్మి రేఱేఁడు కుముదినిఁ బెండ్లియాడ
రమణఁ బఱదెంచు నని తిమిరమణి చదలు
మంగలంబున వేచిన మంగళార్ధ
లాజలవకుసఁ గార లల్లనఁ జెలంగె. 130

తే. దృఢతమోభూతబాధితదిగ్వధూటి
బ్రోవఁ దత్కాలఘనయోగివూర్తిఁ దెచ్చి
నట్టి బల్దివ్విటీ యన నబ్జవైరి
యురుతరశ్రీలఁ దానంత నుదయ మయ్యె. 131

సీ. అజుడు చకోరామరావనార్ధము నిల్పఁ ♦ గొమరారునమృతంపుఁగుండ యనఁగఁ
బతిరాకకును నిశాసతి హారతిం బట్టు ♦ బాగైన రజతంపుఁబాత్రి యనఁగ
ఘనపాంథహృత్పద్మవనములు గలఁచంగఁ ♦ దవిలి యేతెంచువాదంతియనఁగఁ
డొగకన్నె ముద మంది నగుఁగాక యనుచుఁ ♦ బ్రాజ్ఞగముచూపెడుదర్పణంబనంగ
తే. విశదకాంతుల నంతతం వృద్ధిపొంది
శీతకరబింబ మింపొందఁ జెలఁగి దిశల
సాంద్రతరముగఁ జంద్రికారమితి దనరెఁ
గోరికలమీఱి కేరం జకోరకములు. 132

వ. అయ్యెడ. 133

సీ. పచ్చైనసిగలపైఁ బట్లుబొందులు జుట్టి ♦ వలిపెగుడ్డలఁ బొంక మలరఁ గట్టి
సొగసుగా నుదుటఁ గస్తూరిరేఖలు దీర్చి ♦ కడఁగి ముత్యాలచౌకట్లు గట్టి

కరములఁ బచ్చలకడియంబు లొగిఁ దాల్చి ♦ కంఠమాలికలు చొక్కమున నించి
చలువదుప్పటులు పైవలెవాటు గావించి ♦ కర మొప్పుచందనగంధ మలఁది
తే. మల్లెపూదండ లింపు శోభిల్లఁ బూని
పండుటాకులు కపురంపుబాగ లూని
పరఁగఁ జేపట్టియొయ్యారిభామ లెసఁగ
విటులు విహరింపసాగి రవ్వేళయందు. 184

చ. చెలువగు వెన్నెరల్ దళుకుఁ జెక్కులు నిద్దపుముద్దుమోములుం
గులుకుమిటారిచన్గవలు గొప్పపిఱుందులు వాలుఁజూపులు
న్గిలకిలనవ్వులున్ మిగుల నేటగు గాటపునూటిమాటలుం
గలిగి విటావళిం దిరముగా వలపించుచు వేడ్కలత్తఱిన్. 185

చ. చిలుకల తేరునన్ జెఱకుసింగిణివిల్లును దేఁటినారియున్
బలుజిగురాకువాలును వనప్రియసైన్యము పువ్వుదూపులన్
జెలగెడుమీను టెక్కమునఁ జెన్నొదవ న్వెడలెన్ విటాళిపై
మలయమరుద్వసంతఘనమంత్రులఁ గూడి రతీశుఁ డయ్యెడన్ 136

క. పుండ్రేక్షుచాపమునఁ గడు
వేండ్రపుఁబువుటమ్ముఁ దొడిగి విరహిజనులఁ బె
క్కండ్ర నపుడేపె మన్మథుఁ
డెండ్రాయని యొరుఁడు దన్ను నెదురుటలేమి. 137

చ. బలములఁ బోఁజుదీర్చి నిజబాణపరంపరం లెల్ల నేర్చి దో
ర్బల మరుదాఱఁ బేర్చి కడుబాగుగ సింగిణిఁ జేర్చి వీలతోఁ
బలుమఱు నేసి యార్చి వరబంధరవేణులఁ దార్చి నాథుం
గలయఁగఁ గూర్చె నోర్చి యలకాయజువైఖరి నేర్తురే యొరుల్.

ఉ. కొమ్మ లనంగనొప్పుపువుగొమ్మలఁ జేరివినూత్నదివ్యగం
ధమ్ముగెరి మోవి నమితమ్ముగు తేనియ గ్రోలి సోలి యా
ముమ్మరమైనకోడిచను మొగ్గలమీదను వ్రాలి చాల సౌ
ఖ్యమ్ములఁ దేలె లీలఁ బురుషావళి యనన్ మధుపంబు లయ్యెడన్.

ఆ. అంతఁ గడఁక నంతకాంతకుఁ డంగజుఁ
డరయఁ దనదుభక్తవరునిపురము
జనుల నేఁచు టెఱిఁగి సరసగ వే జూచుకై
వడి వేగుజుక్కవొడిచె దివిని. 140

—♦ లయగ్రాహి. ♦—

కుక్కుటము లెంతయును బెక్కు లగుదిక్కులను
నిక్కి మెద మెక్కి భువి పిక్కటిల మ్రోసెన్ ।
చుక్కలును సోముఁడును గ్రక్కునఁ దొలంగి రల
జక్కవలు గేరె మరుఁ డుక్కు చెడిపాఱెన్ ।
చక్కఁగ విహంగములు చిక్కువడియున్న తమ
రెక్కలలరించుకొని చొక్కముగఁ బల్కెన్ ।
గ్రక్కతిసి తేఁటిగము లక్కమలరాజిపయిఁ
బొక్కుచుఁ జరించెఁ దొగ లొక్కట మునింగెన్. 141

చ. అతులతరార్చు లెల్ల నలరారఁగ నెంతయుఁ గ్రోధచిత్తుఁడై
నతజనఘోరకిల్బిషవనంబులఁ గాల్పగ నాత్మ నెంచి శీ
ఘ్రిత నరుదెంచినట్టి యలగంధవహాప్తుఁడో యవ్విధంబునన్
ధృతి నుదయించె జంభరిపుదిగ్గిరిపై హరిదశ్వుఁ డంతటన్. 142

క. పురజనము లపుడు కడున
బ్బురపుంగోరికల నంతిపురములోఁగ
ప్పురపున్ ధూమమ్ము లిడి గో
పురమునైఁ గనకకుంభములు నిల్పి తగన్. 143

సీ. తీరుగా వాణిముత్తియపుఁబందిరు లిడి ♦ కలువలు నించి మేల్కట్లు గట్టి
గోడల నెల్ల రంగుగ, జిత్తరువు వ్రాసి ♦ వేదు దేవతావేశ్మములును
వింతగా నలరించి వృషభకేతనముల ♦ గీములయందెల్లఁ బేర్మి నునిచి
వీధులు జక్కఁగావించి చందనమును ♦ గస్తూరి [illegible] గూడఁ గలిపి చల్లి
తే. యఖిలజనములు పురి నెల్ల నమరఁజేసి
రప్పటికిమున్నె యొప్పులకుప్పలయిన
తనవధూరత్నములఁ దాను ధరణివిభుఁడు
వేగ మేల్కాంచి దత్కాలవిధులఁ దీర్చె. 144

ఉ. తానము లాడి నీమమున ధౌతపటంబులు గట్టి యంత సం
స్థానమునందు భస్మమణిసంఘటితం బగు వేదిమీఁదటన్
భానుకులాగ్రగణ్యుఁ డగు పార్థివశేఖరుఁ డాత్మలోన నిం
పూనిన వేడ్కతోడ శివపూజ యొనర్పఁగ సాగె నుబ్బుచున్. 145

సీ. ఆవాహనందు వృషాధిపవాహున ♦ కాసనం బచలసింహాసనునకు
నర్ఘ్యం బనేకలోకాధారమూర్తికిఁ ♦ బాద్యంబు సుగుణసంపాద్యునకును
నిజభక్తి నాచమనీయ మీశ్వరునకు ♦ స్నానంబు వేదశాఖోక్త స్థాణునకును
వస్త్రం బశేషగీర్వాణసన్నుతునకు ♦ బ్రహ్మసూత్రము పరబ్రహ్మమునకు
తే. గంధ మిభదైత్యదానవిగంధునకును
బుష్ప మశ్రాంతి మునిజనపోషణునకు
ధూప మానవకాంతివిధూపమునకు
దీప ముష్ణాంశుకోటిప్రదీపునకును. 146

శా. నైవేద్యం బహిరాజకంకణునకుం దాంబూల మేపారఁ ద
ద్దేవేశార్చితపాదపంకజునకున్ ధీయుక్తినీరాజనం
బావేశాత్మునకున్ సుమాంజలి రతీంద్రారాతికిన్ విస్ఫుర
ద్గ్రావస్థానునకుం బ్రదక్షిణనమస్కారంబు లర్పించుచున్. 147

సీ. మందారకుందారవిందనీలోత్పల ♦ బంధూకవకుళ సౌగంధికములఁ
బ్రియ మొప్పఁ దులసికా బిల్వాదిపుణ్యలత ♦ లోల్లసద్బహువిధపల్లవముల
ఘనసారచందనాగురుచారుగుగ్గులు ♦ కస్తూరికాదిక వస్తువులను
దధిఘృతగోక్షీర మధురసనారికే ♦ ళాంబువు లనెడుపంచామృతములఁ
తే. బొలుపు మీఱెడుకాంచన పుష్పములను
నాగవల్లీదళక్రముక భాగములను
సలలితాపూపసూపాన్న ఫలతతులను
జనవరుఁ డొనర్చె నవ్వేళ శంభుపూజ. 148

వ. మఱియు గీత వాద్యనృత్తాది బహువిధానందంబుల నంబికారమణు
నారాధించి యిట్లని వినుతింపం దొడంగె. 149

సీ. కలధౌతనగవాస! కరిచర్మకృతవాస! ♦ శరదిందునిభహాస! శరణుశరణు
ఇనకోటిఘనదీప! కనకాద్రిపటుచాప! ♦ సనకాదినుతరూప! శరణుశరణు!
వరయోగిజనలోల! దురితాభ్రవాతూల! ♦ సురరాజవరపాల! శరణుశరణు!
రణరంగరిపుభంగ! రమణీయధవళాంగ! ♦ చతురాగమతురంగ! శరణుశరణు!
తే. సలలితాంభోధితూణీర! శరణుశరణు!
శాశ్వతైశ్వర్యసంయుక్త! శరణుశరణు!
సాధులోకసురోర్వీజ! శరణు శరణు!
శరణు! విశ్వేశ! భూతేశ! శరణుశరణు!

సీ. పాంకంబు గలమంచిజింక నంకంబుగాఁ ♦ గొంకక ప్రేమతోఁ జంక నిడికి
దిట్టతనంబుతో గట్టిగా సామేన ♦ గట్టులదొరముద్దుపట్టి నునిచి
వింతగా సికయు బూబంతిగా జాబిల్లి ♦ సెంతయుసంతసం బెసఁగ నిలిపి
మేలైనయేనికతోలు శాలుగఁ బూని ♦ లీలతో ముమ్మొనవాలుఁ దాల్చి
తే. పొసఁగ భసితంబుఁ బూసి యాఁబోతునెక్కి
గాలిమేఁతరిసొమ్ముల్ గడుధరించి
లచ్చిమగఁడును నలువయు మెచ్చిపొగడ
జగము లేలెడునీశుఁగొల్తు నిగమవినుత. 151

శా. నీరేజోద్భవముఖ్యులౌసురమునుల్ నిన్బ్రస్తుతుల్ సేయఁగాఁ
డా రోక్కింతయు నేగరంచును బుధుల్ తథ్యంబుగాఁ బల్కుచో
నో రాజార్ధకిరీట! మర్త్యుఁ డిఁక నెట్లాపుణ్ బ్రశంసింపఁగా
గౌరీమానసపద్మషట్చరణ! శ్రీకంఠా జగద్రక్షకా. 152

తే. శివశివా యని సన్నుతి సేయనేర
వినయ మొప్పార బూజఁ గావింపనేర
మూఢుఁడను నన్నుఁ గృపజూడు ముదముతోడఁ
బార్వతీలోల సంతతభక్తపాల. 154

క. జయజయపురదైత్యాంతక! । జయజయశృంగారలీల! సదనులశీలా!
శయజయ నాకాధిపనుత! జయజయ లోకాధినాథ! జయ పరమేశా! 154

వ. ఇట్లనేక ప్రకారంబులఁ బ్రస్తుతించి తదనంతరంబ. 155

క. తరుణారుణాంసునిభభా । సురనవరత్న చయఖచితశోభితదివ్యా
భరణోజ్జ్వలాంగుఁ డయి య । త్యురుతరచిత్రాంబరములనాగిధరియించెన్ 156

తే. అరయ రుద్రాక్షమాలిక లఱుత మెఱయ
ఫాలమున భూతిరేఖయు శ్రీల దనరఁ
బసిఁడిపావలు దొడి వైభవము చెలఁగ
గప్రపువిడెంబు సేయుచుఁ గౌతుకమున. 157

సీ. దివి పిక్కటిలఁ బెక్కు తెఱఁగుల నెడలేక ♦ భేరీమృదంగముల్ భోరు చెలఁగఁ
గంతువేమం[illegible]ంతు లనంగ ♦ వంతుకెక్కినకళావంతు లాడఁ
దుంబురు[illegible]థిరస్కృతి సేయ ♦ గాయకుల్ గీతముల్ కడఁగి పాడ
వాదిన[illegible]్రస్తుతి సేయఁ ♦ జేరి భూదేవు లాశీర్వదింప
తే[illegible]ందఱు బిఱుందఁ
[illegible]లానర్ప

రాజసంబున నంతఃపురంబు వెడలి
ఘనత నుర్వీశుఁ డాస్థానమునకు జనియె 158

సీ. చాలుచాలునఁ జాలునీలంపుఁబడగంపుఁ ♦ గంబరము లిమ్మతి లేన కాంతిఁ దనర
గారుత్మతపుమణు లగ్గదియించినట్టి మే ♦ ల్మేడగోడలు సొంపుమీఱి యులర
నిందుకాంతములఁ బొల్పొంద నానర్చిన ♦ సోపానములు వింతశోభ లెసఁగ
వెలలేనివజ్రంపువేదిక ల్చెలువారు ♦ గోమేధికపుగవాక్షులు చెలంగ
తే. నతులవైడూర్యపుష్యరాగాదినీల
రత్నవస్తువెంతియు రచన మెఱయఁ
గొత్తముత్తెంపుజెత్తులు గొమరుమిగులు
కొలువుకూటంబునందునఁ గూర్మితోడ. 159

క. కురుమగధ చోళమాళవ । తరహాటమరాటలాట కర్ణాటకమూ
ర్జరయవన ముఖ్యధరణీ । వరులెల్లం గొలువ భూరివైభవలీలన్. 160

సీ. వేదశాస్త్రపురాణ వివిధరహస్యము ॥ ల్వరుసతోఁ గవిబుధావళులు దెలుప
సంగీతనృత్తాదిసరసవిద్యాప్రౌఢి ॥ కడువేడ్క నర్థసంఘములు నెఱప
శైవవైష్ణవజైనచార్వాకబౌద్ధశా ॥ క్తేయులు తన్మతక్రియలు సెప్ప
కరవాలశూలతోమరభిండివాలాది ॥ శస్త్రపాణులు పరిశస్తిఁ జూప
తే రమణు లిరుగడ వింజామరలు వీవఁ
గడఁగి డెబ్బదిరెండగు ఘననియోగ
ములఁ దవిలి రత్నపీఠాగ్రమునఁ జెలువుదఁ
గొలువుఁగూర్చుండె మేదినీతలవిభుండు 161

క. అతులితవిభవంబున నీ । గతిఁ గొలువున నుండి యచటఁ గలజనములకుం
గుతుకం బొప్పఁగ ధరణీ । పతి దా నపు డిట్టు లనుచుఁ బలికెం బ్రేమన్. 162

చ. వినుఁ డిదె యాదిగాఁ గఁ బృథివిం గలజంగమకోట్ల కెల్లనుం
గొవక్షాని సత్పదార్థముల! గోరినయంతనె పూన్కితోడ లే
దనక రయంబుమీఱ నసయాబు నిత్తు నృపాధిరాజవా
హనునకుఁ బ్రీతిగాఁగ జగమంతయు మెచ్చఁగ నుత్సవంబునన్.

ఆ. ప్రజలకెల్లఁ దెలియఁ బ్రీతిన గావించెద
నడుగకున్నవారి కరయ నాట్టుఁ
జేరి యాసతోడఁ గోరినవారల
కీయలేనివాని కిదియ యొట్టు. 164

క. అని పలికి సంపదిసలం। బనివడి చాటింపఁ బనిచి బాగుగ మొగసా
లను గంటవ్రేలఁ గట్టిం। చెను జనము లెల్లఁ గనువిచిత్రము మీఱన్. 165

వ. ఇట్లు శపథంబు గావించి దిశలంజాటించినఁ దద్వృత్తాంతం బంతయు
విని క్రమంబున. 166

సీ. రక్షపాలలు పైఁడికట్లబెత్తంబులు ♦ శంఖసంఖ్యల మించు శంఖములును
విడిగంటలును గేకిపింఛంపుఁ గుంచెలు ♦ ఛత్రముల్ బలితోళ్ళు చామరములు
నాగదండంబులు నాగపట్టెసలును ♦ గండపెండేరము లుక్కుండలములు
తనువులభూతిపూఁతలు కావివస్త్రము ♦ లెన్నైన రుద్రాక్షమాలికలును
తే. శ్వేతకేతనములు రుద్రవీణియలును
పాత్ర మగునట్టిరజతంపు పాత్రికలును
గేలుఁదామరఁ బలువైన శూలములును
మొలకబంగరుగిలుకు పావలును గలిగి. 167

సీ. అతులితవిమలపంచాక్షరీ మంత్రంబు ♦ మించి కోరికఁ బఠియించువారు
తఱుచుగా శైవకథా రహస్యార్థము ♦ లెన్నటి శిష్యవరుల కేర్పఱచువారు
సారెసారెకు "నమశ్శంభవాయ రుద్రాయ ♦ పశుపతయే" యని పల్కువారు
నడుగడ్డునకుఁ గాహళాదిరవంబులు ♦ చెలఁగించుచును వేడ్క నలరువారు
తే. చిత్రగతులను గానంబుఁ జేయువారు
సరవితో గద్యపద్యము ల్చదువువారు
నగుచుఁ గోటానకోట్లాక మొగిని నడువ
సాగిరా దేల యూలినచందమునను. 168

సీ. మల్లయ్య వీరయ్య మఱి విరూపాక్షయ్య ♦ జడముడిబసవయ్య శంకరయ్య
పిడిఘంటచిక్కయ్య భీమయ్య సో య్య ♦ శివ్వయ్య హరిణాంక శేఖరయ్య
మరులయ్య సంగయ్య మార్కండలింగయ్య ♦ పర్వతనాథయ్య పశుపతయ్య
శరభయ్య రుద్రయ్య లరపాత్రసిద్ధయ్య ♦ శితికంఠసో య్య శ్రీగిరయ్య.
తే. విశ్వనాథయ్య వీరమాహేశ్వరయ్య
యాదిగాఁ బేరు గల్గి మహాత్ములయిన
జంగమస్వాములా రాజసముఖమునకు
సిరగఁ జనుదెంచి రత్యంత సంభ్రమమున. 169

వ. ఇవ్విధంబునఁ బఱతెంచి నృపాలుం గాంచి. 170

శా. ఏరా! భూవర! మా కుఁ గాంచనతురంగేభాంబరాందోళికా
భూరిస్యందనమందిరోపవన సద్భూషామణి శ్రేణులున్
జేరెం గావునఁ బల్లెలుం బశువులున్ లెక్కింప వర్ధంబు మా
కీరా! కోరిక దీఱ మీఱ కిఁక నీవెంతేనియున్ ధీరతన్. 171

క. పాలు పెరుఁ గిక్షురసమునుఁ
బాల ఫలరసములు జేనె శర్కర ఘృతమున్
మే లగుకజ్జంబులు నీ
వేళకుఁ దెప్పించరోరి వేగమె మాకున్. 172

మ. అనుచుం గోరినజంగమయ్యలకు వత్యానంతిచేతస్కుఁడై
మనుజాధీశ్వరుఁ డర్ఘపాద్యవిధులన్ మన్నించుచుం గాంచునా
సనము ల్వెట్టి బహుప్రకారములఁ బూజ ల్చేసి యశ్రాంతమున్
ధనధాన్యాంబరముఖ వస్తువులచేత న్బ్రీతి గావించుచున్. 173

క. అడిగినవస్తు వొకింతయుఁ । దడయక యాక్షణమునందె తాత్పర్యముతోఁ
గడువడి నొసంగుచు భూపతి । పుడమిన్ బ్రతివాసరంబు బోదియొనర్పన్. 174

క. జగంబు లెల్లను నచట భు । జంగమరాజాంగదుని వెసం గొల్వుచు నో
జంగములై వసియించిరి । బంగరపురంబులందు భాసురలీలన్. 175

వ. ఈక్రమంబున నర్ధరాధీసుం డతులితధర్మమార్గప్రచారుండై ప్రతి దినజంగమా
రాధన సేయుచుండె నని సూతుం డెఱింగించిన నైమిశారణ్యమహామును లటమీఁ
దికథా వృత్తాంతం బెట్లని యడుగుటయును. 176

ఉ. హారతుషారహీర శరదభ్రనిశాకరతారకాబ్జ డిం
డీరమరాళపార దపటీరవియత్తటి నీసితాభ్రమం
దారసురేంద్ర నాకలధౌతసుధారససన్నిభోజ్జ్వలా
కార సద్విహార సుమకాండవిదార! యుధారశంకరా! 177


స్రగ్విణి.


చారుకారుణ్యవిస్తార! తారేశ కో
టీర! దైత్యేభకంఠీర వేందాద్రిదిబ్బం 178
దారకానీకమందార! సత్యవ్రతా
చార! గోరాజసంచార! గౌరీశ్వరా! 778

తురగవర్ణనము.

ధరణిధరవరశరణ చిరశుభదాయకా హరిసాయకా
తరణిశశిశుచినయన దురితవిదారణా! లయకారణా!
పరమపురుష హరిహయనుత! పురభంజనా! మునిరంజనా!
హర! గరళగళ! వినుతదనుజభయంకరా! జయ శంకరా! 179

గద్య. ఇది శ్రీమత్కుక్కుటేశ్వర వరప్రసాద లబ్ధ కవితాసామ్రాజ్య
ధురంధర ఘనయశోబంధుర కౌండిన్యగోత్ర పవిత్ర
కూచిమంచి గంగనామాత్యపుత్త్ర బుధజనవి
ధేయ తిమ్మయ నామధేయ ప్రణీతం
బైనరాజశేఖరవిలాసం బను
కావ్యంబునందు
ప్రథమాశ్వాసము.





శ్రీ ర స్తు.

రాజశేఖరవిలాసము.



ద్వితీయాశ్వాసము.

శ్రీ రాజితాఖిలాగమ
పారగ! సురరాజమహాళిభాసురతరకో
టీరా! మణిరుచిరచరణ!
క్రూరాహితమదవిభంగ; కుక్కుటలింగా!. 1

వ. అవధరింపుము నైమిశారణ్యమ... ను నిఖిలపురాణవ్యాఖ్యాన విఖ్యా ౦
డగు సూతుం డిట్లనియె. ... మా రాధనదీక్షితుండై యాతుప ...
ల్లభుండు వర్తించుచున్న ... నాడు. 2

సీ. ఘన మైనతనుకాంతిఁ గను ... మైనఁదాకఁ గేకదలి పాటిఁ
బొడవైనజడలదీప్తులు ... పచులతోఁ ... జెలిమి సేయ
నిండుచందురుఁ బో ... పుండ్రంబు మెఱయఁ
బవమానవశమున ... రాగంబు గూర్ప
గీ. మండి...
నలరు...
గలి...

క. అనఘ! మిముఁబోటిపుణ్యులఁ । గనుఁ గనుఁ గొనుభాగ్యంబు మాకుఁగల్గుటయెల్లన్
ఘన మగువిధిఁ గాంచినచో । దనుఁ బోలుట గాదె తలఁచఁ దాపసముఖ్యా!

సీ. అనవుడుఁ గలహాభోజనుఁడు సర్వంసహా ♦ వరున కిట్లని పల్కె వలను మీఱ
రాజాధిరాజ! యోరమణీయరతిరాజ! ♦ రాజశేఖరపదాంభోజమధుప!
యాచకామరభూజ! హరిదశ్వనిభతేజ! ♦ కాంచనాచలదైర్య కలితశౌర్య!
పండితజనగేయ! భల్లాణరాయ! నీ ♦ పరవారు లేరు ముజ్జగములందు
తే. నడుగునయ్యలకెల్ల లేదనక యీయఁ
జాలినా వెద్దియైన నీచరితమునకు
సంతసం బయ్యె నీపుణ్య మింతయంత
యనుచు వర్ణింపఁ దరమె యయ్యజునకైన.

క. కొట్టితివి రిపులఁ జోరులఁ । బట్టితివి మహేశ్వరాంఘ్రి పంకేరుహముల్
పుట్టితివి వంశమణివై । కట్టితి వర్థులకు నాసఁగు ఘనమగు బిరుదున్. 8

క. వచ్చితి నినుఁ గనుఁగొనుటకు … ణములకు మే ల్భళి యిటు లీ
విచ్చిన యర్చనలకుఁ గను … ము మయ్యె నిచ్చో మదికిన్. 9
తే. పార్థవోత్తమ! నీ …
నిందు రేఖావతిం …
గోరి పతితంబు …
కనఁగ నిహ … 10

సీ. ఫణిహారునకుఁ బ్రి … లిసికొనుట
చంద్రశేఖరపదాబ్జ … ము వినుట
పురదైత్యహరుని … ఁ గనుట

చారుశంభుకథాసుధారసం బానుచు ♦ నవిరళభక్తివైభవముఁ జెంది

తే. వామదేవార్చనంబె జీవనము గాఁగ
జ్ఞానర ముక్తివధూటికి సుంకు వోసఁగి
యలర నిహపరసౌఖ్యంబు లందవలయు 12
మాహితసుజ్ఞానమతి యైనమానవుండు.

మ. పురవిధ్వంసిపదారవిందయుగళీపూజావిధానోల్లస
ద్వరమార్తాండమహోగ్రచారుకిరణ వ్రాతంబుచేఁ గాక యో 13
నరనాథోత్తమ! యెంచిచూడ భువి నవ్యాయక్రియాయుక్తిదు
స్తరవిస్తారనితాంతఘోరకలుషధ్వాంతౌఘముల్వాయునే.

తే. విను మిలాధీశ! కడు నవివేకులయిన
నరు లెఱుఁగరు గాక శంకరునివంటి
భక్తలోకాభిరక్షణప్రౌఢి నలరు 14
దైవ మెందైనఁ గలఁడెచిత్తమున నరయ.

క. చదువులు పెక్కులు నేర్చియు ♦ మది దుర్జనుఁ డెట్టు లభవుమహిమ యెఱుంగున్
వదలక విద్యలు నేర్చియుఁ ♦ బదపడి కాసరము ముక్తిపద్ధతిఁ గనునే? 15

మ. బలభిన్మౌళిమణిప్రభావిసరశుంభద్దివ్యపాదద్వయున్
బలవద్వైరినిశాచరాంబుదజగత్ప్రాణున్ ఫణింద్రాంగదున్
నలినాస్త్రేందుకృశానులోచను సువర్ణగ్రావకోదండునిం
గలుషారిన్ ఘనునిం గడుం దెలియ శక్యంబౌనె యెవ్వారికిన్? 16

మ. సురదైతేయులు వారిధిం దరుచుచోఁ జోద్యంబుగా నయ్యెడం
గరళం బుద్భవమై జగంబుల వడిం గాల్పంగఁ దా నవ్విషం
బరయం గుత్తుకయందు బూని దయతో నంతర్బహిర్లోకముల్
పరిరక్షించినయట్టిశంభునిప్రతాపం బెన్న సామాన్యమే? 17

క. నెతి ద్వాదశవర్షాయుః ♦ పరిమాణు మృకండతనయు బ్రతికించి యమున్
గరువం బణఁచినశంభుని ♦ చరితం బహివరున కైనఁ జనునే పొగడన్? 18

క. సర్వేశుఁడు దానని కడు ♦ గర్వంబునఁ బలుకుచున్న కమలజుశిరముం
గీర్వాణులెన్నఁ దుంచిన ♦ శర్వునివిక్రమ మెఱుంగ శక్యమె చెప్పుమా? 19

మ. హరిజంభారివిరించిముఖ్యు లగుదేవానీకముం గూర్చి శం
కరునిం బిల్వక దక్షుఁ డధ్వరముఁ దాఁ గావించుచున్నంత న
గ్గరళగ్రీవుఁడు వానిఁ బట్టి శిరమున్ ఖండించి గీర్వాణు లం 21
దఱినిం గొట్టిన యట్టితద్విజయ మేతన్మాత్రమే భూవరా!

తరళ—సురల కేరికిఁ గల్వరా శతిచోద్యలీలఁ జెలంగు న
ప్పురము లొక్కటి శరముఖంబునఁ బూని యేసి జగంబు లా
దరముమీఱఁగఁ బ్రోచినట్టిసుధామయూఖకిరీటినిం
దలమె సన్నుతిసేయ నింతయు ధాతకైన నరేశ్వరా! 21

సీ. మహిమమీఱఁగ సర్వమంత్రరాటన బొల్చు ♦ గాయత్రి కెవ్వాఁడు నాయకుండు
కనుఁదమ్మిఁ బూజింపఁ గైటభారాతికిఁ ♦ దిరముగాఁ జక్ర మే దేవుఁ డిచ్చె
బ్రహ్మాద్యఖిలజంతుపరిపాలఁ డౌటచేఁ ♦ బశుపతినామ మేప్రభున కలరు
శ్రుతి 'యేక ఏవ రుద్రో న ద్వితీయ' యం ♦ చనిశంబు నేవాని నభినుతించు
తే. నట్టిగిరిజేశుఁ డఖిలేశుఁ డఘవినాశుఁ
డార్తరక్షాధురీణుఁ డగాధమూర్తి
గరళగళుఁ డొక్కరుఁడె కాక కలఁడె మరియు
దైవమెందయినఁ బరికింప ధరణినాథ! 22

ఉ. చీమ మహీరుహాగ్రములఁ జేరి ఫలంబులసార మెంతయుం
బ్రేమ భుజించురీతిఁ గడుఁబెద్దయొడల్ గలయుష్ట్ర మేక్రియం
దా మెసఁగంగ నేర్చు? విదితంబుగ నిశ్చలుఁ డైవభక్తుఁ డన
ట్లామినువాఁక తాల్పువిధ మజ్ఞభవుండు నెఱుంగ నేర్చునే? 23
ఉ. తొల్లి గుణాఢ్యుఁ డైనచిరితొండఁడు వేడ్కను శైలరాట్సుతా
వల్లభుఁ గొల్చి యాత్మజుని వంచనలేక వధించి భక్తిరం
జిలఁగఁ బాక మర్పణముచేసి నిరంతరకీర్తిమంతుఁడై
యెల్లజగజ్జనం బెఱుఁగ నీశ్వరసత్కృపఁ జెందఁడే తగన్. 24

క. కావున నీవత్తెఱఁగున ❦ భావజమదహరుని చరణపద్మంబులు స
ద్భావమునఁ గొల్వు మికఁ నా ❦ దేవుఁడు కరుణించి యొసఁగుదివ్యపదంబున్. 25
వ. అనుటయు మునీంద్రునకు నరేంద్రుం డిట్లనియె.
సీ. తాపసోత్తమ! ధరాధరకన్యకాధీశుఁ ♦ డనిశంబు చాంచలిశునివిధమున
జగదుద్భవస్థితిసంహారకరుఁడును ❦ సకలభూతాంతరస్థాయి యగుచుఁ
గర్తయు భోక్తయు గణుతింపఁ దానయై ♦ వర్తించుఁగా కెట్లు నేర్తు రారుఁ?
కావున నద్దేవుకరుణాకటాక్ష వీ ❦ క్షణముచే ప్రీతమెట్లు జరుగగలదో?
తే. కాక మహాబోంట్ల కిది పూనఁగాదరంబె!
యనుచు వినయంబుమీఱ మేలైనయట్టి

కట్టము లొసంగుటయు మాని కౌతుకంబు
మదిని దైవార వికసితవదను డగుచు. 27

క. వీణియసుతిఁ గూర్చి జగ ♦ త్ప్రాణాశనధరునిమహిమఁ బాడఁగ విని భ
ల్లాణుఁడు మదిఁ జొక్కుచు గీ♦ ర్వాణమునీంద్రుని నుతించె రభసముతోడన్. 28

వ. ఇవ్విధంబున నారదుం డవ్వసుంధరావల్లభుం డొసంగుపూజలం గైకొనియనే
కాశీర్వచనంబు లొసంగి యతనిచేత నాజ్ఞ వడసి తద్వృత్తాంతం బీశ్వరుని కెఱింగించు
వాఁడై చనుచుం దనమనంబున 29

సీ. చిలువలదొర నంచివిలువమించినసొమ్ము ♦ సొగసైనసిగపువ్వు సోగల ఱేఁడు
పాలుపుగుల్కెడు దాలఁబోతు చొక్కపుజక్కి ♦ పగఁగు నేతగతోలు పట్టుచాలు
తెలిపక్కెబలు రాతుతలపువ్వు పళ్ళెంబు ♦ బాగైనవ్విసం బోగిరంబు
వణఁకుబ్బలిపట్టి వలపులయిల్లాలు మొగములాతిటి పేటి ముద్దుకొడుకు
తే. సరవిఁ జక్కలయొకిమీఁదు సంగడీఁడు
పసిఁడిమల విల్లువెన్నుండు పొసఁగునమ్ము
కడలిదొరపాముపారియుఁ బుడమితేరు
గాఁగఁ జెలువొందుముక్కంటిఁ గాంతుమదిన్. 30

వ. అని మహేశ్వరధ్యానంబు సేయుచు. 31

చ. చని కనియెన్ని లింపమునిసంతతభవ్యయశోవిశాలమున్
సనకసనందనప్రముఖసాధుగణస్తుతిమూలముస్స్వపా
వనతరసాగ దేశపరివర్తితికిన్నరకంబుకంధరీ
జనమృదుగానమోదితభుజంగమజాలము శ్వేతశైలమున్. 32

సీ. ప్రకటితసహకారపల్లవోద్యత్స్వాద ♦ నామోదపరభృతోద్దామరవము
ఘననితంబస్థలోద్గాఢలీలాలోల ♦ గీర్వాణకామినీ గీతరవము
చారుమారుతపూరితోరుత..శేష ♦ కీచకానీక పరికీర్ణరవము
సదమలనిర్ఝరీ సందోహసంభూత ♦ నూనితఘూర్ణాయమానరవము
తే. సతతగంగాతరంగసంగతబలాక
చక్రసారసహంసాదిశకునిరవము
నొక్కటఁ జెలంగు మిగులఁ నుదగ్రోత్సవముగ
సురుచిరంబైన యమ్మహీధరమునందు. 33

చ. గుఱుతుగ పద్మరాగమయకూటతటంబు ... సేయు స
త్కటికనికరంబు లాప్రకటకాంతులఁ ... మెత్తద

ల్సరగున వానినూత్నమదసారణలీలలఁజేరి నిర్ణయం
బెఱుఁగకయుండుఁ దిమ్మిరుచు నెంతయు నబ్బురపాటుతోడుతన్.

ఉ. చందురుకాంతచప్పరపుఁజాయలఁ గిన్నరదంపతుల్ కడుం
బొందుగ నాశ్రయంబులను బుష్పశిలీముఖకేళిఁ దేలి య
రుందురు శేలునుం బవలు నశ్వతురంగశిరస్సుధాంశురు
గ్భృందముల న్మణుల్గఱఁగి వెంపలరం బయిఁ జిల్కనగ్గిరిన్. 35

సీ. కొదమసింగములతోఁ గదిసి మేలములాడుఁ ♦ గేరుచు నున్మత్తవారణమును
వాడిమెకంబులఁ గూడి వేడుకతోడఁ ♦ గ్రీడించుఁ బోదలై లేడిగములు
పేర్మితో బావురుబిల్లుల మెల్లన ♦ సయ్యాట లాడు మూషకచయంబు
గావరం బలరారఁ గాకులబోతులఁ ♦ జేరి లీలల నుండు వారువములు

తే. చిలువలు ముంగిసలుచాలఁ జెలిమిసేయుఁ
దగరులెప్పుడుతోఁడేళ్ళఁ దగిలియుండుఁ
బగ లొకించుక యును నెఱుఁగ కప్పర్వతమునఁ
దుహినకరశేఖరుమహామహిమఁ జేసి. 36

మ. కమనీయామలతోయసంయుతములౌ కాసారరాజంబు లం
దము మీఱ న్విలసిల్లుచుండుఁ బొగడొందం దత్ప్రదేశంబులం
గుముదేందీవరపద్మహల్లకలసత్కూర్మాండజగ్రాహవ
క్రిమహావ్యాళకుళీరహంసబకగోకస్తోమధామంబులై 37

చ. ఘనమగు పోఁకమ్రాఁకులును గాంతినిఁ జెన్నగుపొన్నగుపొన్నగున్నలుం
బనసలు నారికేళములు పాటలకుల్ వకుళామ్రసాలచం
దనములుం పారిజాతములు దాడిమముల్ పున్నాగపొన్నలాదిగాఁ
దనరున నేకభూజములు తచ్ఛిఖరీశసమీపభూములన్. 38

వ. మఱియును.

చ. సకలితపత్రము ల్పికటజాలక చంచువులు న్వసింప నిం
చుకశుకనామ మబ్బుటనె సొంపున మాయ సమంబె? తాళకిం
శుకము లటంచు నెంతయును జూడఁగ నోర్వక తమ్ముఁ బల్మొఱన్
శుకములు పల్కనం దతులశోభలఁ గేరుపలాశజాలముల్. 40

చ. సకలసుమంబులం దుఱుముకంభున కగ్గొనరించి వానిపూ
జకు వెలియైనగేదఁగిని [illegible] కుండు నటంచు పుల్లచం
పకములు పూర్కితో [illegible] లఁ బాఱఁగఁ దోలుఁజేరనీ
యక యటుగానిచో [illegible] సిన దేమి వానికిన్. 41

తే. మెండుకొని గండుతుమ్మెదపిండు నిండి
యుండఁ గన్నులపండువై బొండుమల్లె
పొద లలరు నందు హారిరత్నపుంజ ఘటించి
నెఱినిడినముత్తియంపుఁబందిరులనంగ. 42

చ. సురుచిరపల్లవప్రకటచూతలతాస్థితకోకిలావళు
ల్వరుసఁ జెలంగు మాధవుఁడు వావిరి నవ్వనలక్ష్మి కెంతయున్
గుఱుతుగఁ బ్రేమతోడఁ దన గూర్చి యొసంగినశోణనీరజ
స్ఫురదసితోత్పలౌఘములఁ బోల్పగుమాలికలో యనంగడున్.

రగడ. మఱియుఁ జివురించు నెలమావులను రావులను
బొరిఁబొరి నివిలసిల్లు పూవులను దావులను
సొలయుచును జారుతరసూనములఁ లీనముల
దలరునిందిందిరవితానముల గానముల
వారూఢఫలరసాహారముల బీరములఁ
గేరి పోలుపారుమదకీరముల వారములఁ
బగలు రేయిలతాగ్రభాగములభోగములఁ
బొగరెక్కి కూయుపికపూగముల రాగములఁ
మాటికిని బొదరిండ్ల మాటులను నీటులను
గూటములబెనఁగుసురకోటులను బోటులను
దానకము లైనమందారముల తీరముల
మానైనపుష్పాడిదుమారముల పూరముల
మరిగి విద్యాధరకుమారికల చేరికల
సరసగతి నలగారుశారికల కోరికల
విరివిమీఱఁగ నెపుడు వేదముల నాదముల
మొరయుమునిజనులసమ్మోదముల వాదముల
నయమొప్పసంతతానందముల డెందములఁ
బ్రియలీలఁ దగువధూబృందముల చందముల
బలమైనపూఁదేనెవానలను గోనలను
జెలఁగి తడియునిలింపసేనలను జానలను
దఱుచైనఘనసారతరువులను బొదువులను
దిరమైనవలచదురు తెరువులను విరువులను
నెఱిఁబూచుసంపెంగనీడలను వాడలను

సరవిఁ దిరిగెడుచెలుల జాడలను గ్రీడలను
దోలంగ కతియంద వాతూలములలోలముల
నలరియాడెడు మహోవ్యాళములజాలములఁ
దోడరి మార్గము లెల్లఁ దుండముల కాండములఁ
దడిపివిలసిల్లు వేదండముల తండముల
బరగుగిరిచెంగటను ధాత్రిమున గోత్రమున
మరలకవసంత మతిమాత్రమున మాత్రమున.

క. వెండియుఁ బ్రచండమండల ♦ మండితమార్తాండ కంసమంచితమైయు
ద్దండజగ దండభయదా ♦ ఖండిగతి గ్రీష్మఋతువు కడునొప్పారెన్. 45

వ. మఱియు మింటినంటిన యమ్మహీధరంబు జంటన శక్రచాపంబులం బన్నిచెన్నుగఁ గారుగ్రమ్ముచున్న పెనుమబ్బులును మబ్బునిబ్బరంబు గాక యుబ్బరంబుగా గొబ్బున మెఱసి మరలి చనుక్రొక్కారుమెఱుంగులును, మెఱుంగులును, గుబ్బునం గనుంగొని యంతరంగంబునఁ బ్రియాంగనల మేల మెఱుంగులఁ దలంచి యల్లన నుల్లంబు ఝల్లున నొల్లబోయి మల్లడిగొని తల్లడిల్లెడు పాంథవ్యూహంబుల గేహినులకు మోహం బలరఁ బ్రియులరాక యెఱింగించు తెఱంగున ఘోషించు ఘనతర స్తనితంబులును, స్తనితశ్రుతిజనిత కుతూహలార్హంబు లగుబర్హంబులు విప్పి లెస్పతవర్తనంబులు సేయునీలకంఠధ్యానంబులం హీనంబులుగాక సోఁకిన లీనంబులై యుండు భీకరదర్వీకరానీకంబులును, దర్వీకరానీకంబుల నొక్కొక్కతఱి నాలోకించి మూఁకలై పాఱుభేకంబులును, భేకంబులశోకంబులఁ బాపిలోకంబు లేకంబుసేయుకరణి నదీహ్రదంబులు నిండి యఖండంబులై పాఱునట్లుగాఁ గురియువారితవారిధారా పరంపరలును, వారిధారాపరంపరవలన నుండి మెండుగఁ దండంబులై పుడమిముద్దియకు సమయనాయకుం డొసంగిన నూత్నహారరత్నంబు లనంబడుకరకరలును, కరకలసరకుగొనక యిఱికి జలబిందువులు లందంబుగాఁ గ్రోలిసోలినచాతకవ్రాతంబులును, చాతకవ్రాతంబుల కౌతుకం బలరనని దిశల నెఱింగించు విధంబునం బఱచు కేతకీగంధబంధుర గంధవాహంబులును, గంధవాహంబులకు జలికింపక పెంపున గుంపులై మృగయావిహారలంపటంబునగ్రమ్మరు కిరాతులునుఁ కిరాతయువతీ చరణపంకజ సంకలిత కుంకుమాంకిత పంకంబు లగుతెరువులును, తెరువులం బరువులై విరువులుగ బూసి మురువులలరు కదంబతరువుల్సుతిరువుల నిరవులు చేసి మొత్తంబుగఁ బిల్లల నిడియుల్లసిల్లుఖగంబులును ఖగపోతంబులకు

మేఁతలిడుదాత లనదగిఁ నానాకీటకకోటులం బాటిల్లు పచ్చకపట్టును, పచ్చికపట్టుల దట్టంబులై మకరతప్రదేశంబుల భాసిల్లు పద్మరాగంబుల చెవులు ననలరు సిందురగోపంబులును గలిగి వితరణవాస్తంబునుం బోలెనిరం తిరవారిధారాకరంబై, మహాశైలగేహంబునుగ బోలె సమంచితనీలకంఠ శబ్దంబై, దివ్యజ్ఞానమార్గయుం బోలె వికసితను మనోయుక్తంబై, యుత్కర్షంబునఁ గర్షకహర్షదం బగువర్షాగమంబు నొక్కభాగంబున.

చ. కొలకులఁ బద్మముల్ తోఁవ కోమలకాంతిఁ జెలంగ సస్యము
ల్వలపతితంబులయి పొదల భవ్యవిహంగుఠలీలమీఱు చు
క్కలదొర తేలు వెన్నెలలు గాయఁగ వేల్పులతోఁవ చాల ని
ర్మలతి వహింప నందుల శరత్సమయం బలరారు నొక్కెడన్. 47

సీ. ఉష్ణ ... నిలముల మొత్తంబు లలరారె ♦ సాంద్రతుషారగ్నంబు గురియ
లీల మీఱ రసాలసాలము ల్నవలెత్తి ♦ నదులెల్ల నింక కాల్నడలుగాఁగఁ
జలికి నోడినభంగి శాంతరూపము దాల్చె ♦ చండభానుఁడు వేగ జరుగుచుండఁ
గొమ్మలగుబ్బ చన్గొండలదండల ♦ నెల్లవారును మని యుల్లసిల్లఁ
తే. దెఱవలకు సంగజునికేళిఁ దృప్తియలరఁ
జేయవలె నని తలఁచి నిల్చెడువిధమున
యామినులు దీర్ఘములమీఱ నన్నగమున
నలరు హేమంతబుతువొక్క తలమునందు. 48

వ. మఱియు నమంద సుందరకుందబృంద నిష్యందనమ రందపానానందితహృదయార విందేందిందిర సందోహం బగు శిశిరసమయంబును నొక్కభాగంనబుఁ గలిగి, యిట్లు షడృతువులుందప్పక యెప్పుడును వర్తింప నలవిగాక మనోహరవస్తై చెలంగు నమ్మహీధరాగ్రభాగంబున.

సీ. మరకతహారినీలమౌక్తికాంబుజరాగ ♦ వజ్రవైడూర్య ప్రవాళపుష్య
రాగగోమేదికరత్న సంస్థాపిత ♦ మహితకాంచన దివ్యమందిరముల
శక్రాదిదిక్పతు ల్సరవితో సేవింపఁ ♦ [illegible] ంబులు బలసి కొలువ
వీరభద్ర కుమార విఘ్నరాజ విరించి [illegible] లు చనువు సేయఁ
తే. కశ్యపాగస్త్యమాండవ్య గ[illegible]
వాఖిల్య భరద్వాజవామ[illegible]
గాలవవసిష్ఠమై తే[illegible]
లయినముని సంఘ[illegible] 50

క. మఱియును. 51

సీ. గొనికొని సశివ ఏకో దేవ యంచును ♦ సరవితోఁ బల్కెడుశారి కలును
దత్పరీతిని శివా త్పరతరం నాస్తి యం ♦ చాడెడుమద మరాళావళియును
హర వామదేవ మహాదేవ యని భక్తిఁ ♦ గీర్తించుఘనరాజకీరములును
భర్గ శంకర పరబ్రహ్మ త్రినేత్ర యం ♦ చారయఁ గేరుమయూరతతులు
తే. నభవభూతేశహరివిరించ్యర్చితాంఘ్రి ♦ పంకరుహయుగ్మ యనిగేరుపరభృతములు
గలిగి యభినవరంభ్యంగారగరిమఁ దనరి ♦ మహితగతి నొప్పుశశిమాళిమందిరంబు. 52
క. అద్దివ్యధామ మెంతియు, ♦ నుద్దామతఁ జొచ్చి యందు నొకచెంగటఁ దా
నుద్దీపితమణిమయ మగు, ♦ గద్దియనై సౌఖ్యలీలఁ గదిసి వానిన్ ♦ 53
సీ. ఘనరత్న రజితకాంచనభూషణవ్రాత ♦ సతతవిశాలయశస్సమేత
నిజభక్తలోకమానితకల్పభూజాత ♦ భూరికారుణ్య విస్ఫురితచరిత
మహిమదానగర్వమగ్నవిఖ్యాత ♦ ముదితాప్సరోజనముదితగీత
కమనీయతరదివ్యకరధృతశుకపోత ♦ వితతకటాక్షపోషితవిధాత
తే. బుధజనవ్రాత కేవలభువనమాత ♦ యగు మహాసితనగజాత నమితపూత
నభినవానందబంధురస్వాంతుఁ డగుచుఁ, ♦ గనియెసురమాని కన్నులకఱవుదీర 54
సీ. సర్వగీర్వాణ ప్రచయసమర్చితదివ్య ♦ చరణారవింద యేహరిణనేత్ర
హారహీరపటీరతారకాహిమచారు ♦ కీర్తివిస్తార యేకీరవాణి
సతతమానితదాసజనగృహాంగణలక్ష్మ ♦ కల్పభూజాత యేకంబుకంఠి
సమరారిసందోహసంహార స ♦ ద్వికమోల్లాస యేవిధునిభాస్య
తే. చిరతరైశ్వర్యయుక్త యేచిగురుఁబోణి ♦ విమలసౌందర్యమూర్తి యేదివ్యరదయాన
భూరికారుణ్యచిత్త యేపుష్పగంధి, ♦ యట్టిశర్వాణి నతిభక్తి నభినుతింతు 55
మ. సురరాజార్చిత పాదపద్మయుగళీ! సూరిస్తవానందినీ!
శరదిందుప్రతిమాననుందరముఖీ! చంచత్కురంగేక్షణీ!
పరదైతేయభయంకరీ! శివకరీ బ్రహ్మాండభాండోదరీ!
దురితవ్రాతలసన్మతంగజహరీః దుర్గా! జగత్పావనీ!
తోటకవృత్తము. జయ శాంకరి [illegible] రితా!
జయ సర్వవర [illegible]
జయ సంతత [illegible]
జయచంద్రధ [illegible]
చ. అని వినుతించుచున్నఁగని [illegible] ! నీ
వెనయగ నెందు నుఁ [illegible]

జ్జను లగువారివార్తలు నిజంబుగ వేగ నెఱుంగఁబల్కవే
యనవుడు నారదుండు వినయంబునఁ జెప్పఁదొడంగెఁ బొంగుచున్. 58

మ. విను శర్వాణి! యశేషలోకములు నే శిక్షించితిం గాని ధా
త్రిని మర్త్యుల్కడు శంభుభక్తినియతిం దీపించుచున్నిత్యసం
జనితానందము నొంది రందు నొకయాశ్చర్యంబుఁ గన్గొంటి నో
జననీ! సత్కృపఁ జిత్తగింపుమది విస్పష్టంబుగాఁ దెల్పెదన్. 59

సీ. ఘనత మీఱఁగ సింధుకటకం బనఁగనొప్పు ♦ పురవర మొక్కటి ధరణియందు
నప్పట్టణం బేలు నమితకృపాస్వాంతుఁ ♦ డర్కవంశజుఁడు ధర్మాద్రిధీరుఁ
డనుదినశైవవ్రతాచారశీలుండు ♦ భల్లాణు డనురాజు భక్తిమిగుల
నడుగనిజంగావ కలరఁగా నొట్టగు ♦ నడిగిన తేరన్న నదియె తనకు
తే. నని దిశలనెల్లఁ జాటించి యద్భుతముగఁ ♦ దనదు మొగసాల నందంబుదనరగంట
వ్రేలగట్టించె నెంతయు వేడ్కతోడ ♦ నెద్ది వేఁడిన నర్థుల కిచ్చుచుండు. 60

గీ. మఱువఁ డెప్పుడైన శివనామమంత్రజపము ♦ వెఱవఁ డేదైన నర్థులు వేఁడుటకును
బఱవఁ డరిసంఘములకు సంగరమునందు ♦ గిరిశపదభక్తినిరతుండు నరవరుండు. 61

క. కోప మునికైన లేద ♦ రూపమనిరతప్రతాపుఁ డాగి నీతనికిం
గోప మని తలఁచి శాత్రవ ♦ భూపతు లరుగుదురు తమదుపురవరములకున్ 62

గీ. అర్థరాధీశునగవరిసమృద్ధి యతని ♦ భక్తిమార్గంబు భాసురయుక్తిఁ దెలిసి
మీకు నెఱిఁగింప వచ్చితిఁ బ్రకటముగ ♦ సమదపికవాణి! శర్వాణి! జలజపాణి! 63

ఉ. నావుడు శైలపుత్రి మునినాథునిపల్కుల కాత్మలోన నెం
తో వెఱగంది సంతసముతో నపు డాతని వీడు కొల్పి భ
క్తావళిఁ బ్రోచుతత్పర నందముమీఱఁ బయోరుహాక్షి యా
భావజగర్వభంజనునిపాలికి శీఘ్రము యేగి యిట్లనున్. 64

సీ. జయ జయ ఫణిహార! సర్వలోకాధార! ♦ జయ జయ నగచాప! శశికలాప
జయ భక్తసురభూజ! సంతతోజ్జ్వలతేజ! ♦ జయ మహోన్నతవేష! సాధుపోష!
జయ మానిజనపాల! సామగానవిలోల! ♦ జయ చక్రధరబాణ! రరధితూణ!
జయ చారుదరహాస! సామజాజినవాస! ♦ జయ విధుస్తుతిపాత్ర! సత్పవిత్ర!
తే. జయ జయాసురవముఖ్యనిర్జరకదంబ ♦ భస్మమకుటాగ్రసుఘటిత ప్రకటనూత్న
చిత్రరత్నప్రభావిభాసితసుదివ్య ♦ చరణపద్మద్వయోల్లాస! జయమహేశ!

వనమయూరవృత్తము. సామజహారా! హార! తుషారకభూషా
కామిఫలప్రద! జగద్వితవేషా!
తామరససంభవసన్నుతా! గగనకేశా!
నీమహిమ లేఁ బొగడ నేర్తునె గిరీశా!

క. జగములు వీడెఁ బుట్టింపను ౹ దగ సంరక్షింప నణఁప దైవమ వని ని
న్నొగడును గాదు ముదంబున ♦ నిగమంబులు దేవ దేవ! నీలగ్రీవా!

క. అరయ నొకవార్త విని మీ ♦ కెఱిఁగింపఁగ వచ్చితి నిపు డెంతయు వేడ్కం
బరిపాటిఁ జిత్తగింపుము ♦ పరమేశా! నగనివేశ! భవ్యవిలాసా! 68

క. హెచ్చుగ గొల్చినవారికి ♦ మెచ్చుగ నర్ధాంగ మయిన మిగులం గృపతో
నిచ్చుఘనమైనదేవుఁడ ౹ వచ్చుగ నినుఁ బొగడఁ దరమె యవ్విధికైనన్. 69

సీ. దంటయై యొకఁడు నేత్రమున నిన్బూజించె ♦ వింటనొక్కఁడు గొట్టె వెఱపులేక
యింట గావలియుంచె నిరవుగా నిన్నొక్కఁ ♦ డొంటిగా దండెత్తె నొకఁడు గినిసి
కంటకబలర తోఁకటఁ గ్రుమ్మ నొక్కఁడు ♦ కుంటెనవిన్నంపె గోర్కె నొకఁడు
గొంటితనమున జాల్గాలి తోఁప్పనొకఁడుఁ ని ♦ న్నొంటిగ వెలిసేసె నొకఁడుపాని

తే. మతియు నిటమీఁర సన్నుతికరము గాఁగ ♦ నొక్కభక్తసంఘధాత్రిపై నిక్కముగను
నిన్నుఁగొల్చుచున్నాఁడు చెన్నుమీర ♦ నతనిమహిమ లెఱిఁగింతు నభవ! వినుము 70

క. నెఱిసింధుకటక మనియెడు ♦ పురి యేకృపాలుఁ డమితపుణ్యుఁడు తగ నీ
శ్వరభక్తుఁడు భల్లాణుం ♦ డరయఁగ సతతంబు జంగమార్చనపరుఁడై. 71

చ. అడుగకయున్న జంగమున కారయ నొట్టగుఁ గోర్కె మీఱఁగా
నడిగిన నియ్యకున్నయెడ నట్టియగుం దన కంచుఁ బల్కుతా
నెడతెగ కర్థియై వడి నిచ్చుచు గర్వముతోడ నున్నవాఁ
డుడుపతిసత్కిరీట! కమలోదరపూజిత భక్తవత్సలా!. 72

గీ. అతనిపట్టణమునకు నీ వరుగుదెంచి ౹ సరవిఁ దద్భక్తిమార్గంబు లరసి చూచి
రమ్ము వేవేగ నని గిరిరాజపుత్రి ౹ పల్కుటయు మోదమునుండె భర్గుఁడపుడు 73

క. అద్భుతము నొంద నేటికి ౹ మద్భక్తులజాడ లెఱుఁగ మదవతి! సరసీ
జోద్భవహరిజంభాసుర ♦ జిద్యోగీంద్రులకుఁ దరమె? సరతరయుక్తిన్. 74

క. నాకన్న నధికు లెన్నగ ౹ లోకానీకంబు లెల్ల లోఁగొనఁగలరో
కోకస్తని! మద్దాసులు ౹ చేకొని యెటులాడుచున్నఁ జెల్లుం జుమీ! 75

ఉ. నిక్కముఁ దెల్పెద న్వినుము నీరజనేత్రి! విధాతకేనియుం
జిక్కనికింతి భక్తునికిఁ జిక్కినపద్ధతి నట్టు లౌటచే

మిక్కిలిభక్తిని గొలిసి మీఁతి నరుండు విధూతపాపుఁడై
వెక్కువిధంబుల న్మహిమఁ జేర్మి వహించు సుదగ్రలీలలన్. 76

తే. అశ్వమేధాదియాగంబులైన ధేను, ♦ భూహిరణ్యాభయాయతులాపురుషశకట
ముఖ్యదానంబులైన నోమోహనాంగి, ♦ సరవి మద్భక్తికింతైనసరియె? చెపుము! 77

క. అలిగినచో విధినైనం, ♦ దలఁ దుంతు నిజంబు మీఱ దయచేసినచోఁ
దలఁ దాల్తు నెపుడు వేడుక, ♦ లలర గురుద్రోహినైన నంబుజనేత్రా! 78

క. కంటికి ఱెప్పవలె న్నా, ♦ ల్గంటిరొ! మద్భక్తవరునిఁ గాచుకొనుచు నే
న్వెంటం దిరుగుచు నెప్పుడు, ♦ వింటే! చర్చింప నికఁను వేయేమిటికిన్ 79

ఉ. కావున నీదువాక్యమును గాదన కిప్పుడ యేఁగుదెంచి త
ద్భావరభక్తి చూచుటకుఁ దోడ్కొని శీఘ్రముగాఁగ వత్తు ని
చ్చోవరవర్ణిని యిలువ శోభనలీల వసింపు మింపుదో
నీవని బల్కి యద్రిసుత నెమ్మది సమ్మదిచేసి యంతటన్. 80

తే. హరిసురేశాబ్జసంభవాద్యమరవరుల, ♦ వేడ్క మీఱంగ నప్పుడే వీడుకొలిపి
కొలువు చాలించి వేవేగ నిలకుడిగ్గి, ♦ తనర భల్లాణువీటికి, జనుచునుండె. 81

క. చనిచని శివుఁ డొకచో, ♦ ఘనతరకల్లోలమాలికాతతి భాసి
న్వినుతయశోరాశిం ద్రిభు, ♦ వనదురితవినాశిఁ [illegible]ణవారాశిన్. 82

సీ. వేలాతలోద్దంచ దేలాలతా గ్రితి ♦ హేలావి ... లు
శుంభరత్కుటారంభకుం భీరసగ్రిహ ♦ కు ... ౦బు
రంగన్మహోత్తుంగణంగావళీతట ♦ శృంగా...
భూరిప్రికారసంచారధారాధర ♦ వా... ...క

తే. కలితబలయుతఘనతిమింగిలవిలాస...
కేకకర్కటతమతకుంభీరశక్తి, ♦ ... 83

చ. సకలజగంబుల న్మనుచు...
ప్రకటితలీల నంచు నలపా...
తమనకుఁ గాన్క లియ్య...
జాకొ యన నొప్పు... 84

లయ గ్రి...

నెమ్మి యలరార నటనమ్ము లొనరించు
నలకొమ్మరో యనంగఁ జెలువమ్మగు నకూపా
రమ్మునఁ జలంగు నిరతమ్మును విలాసగతిఁ
దిరిమ్మరుచు వీచిక లొక్కుమ్మడినిఁ జూడఁగన్,

చ. సలలితనూత్నరత్నమయసైకతము ల్విలసిల్లు నచ్చతుం
గలితబలాకజాలము లఖండగతి న్వసియింపఁ జాలని
మ్మల మణిమేఖలాఘటితముం బరిశుద్ధనవీనచేలముం
గలజలజాక్షి చొక్కపుని గారపుగొప్పపిఱుందులో యనన్. 86

ఉ. బాలరుపుష్పబోణులు వెసం దమబిత్తరివాలుఁగన్నులం
బోలిక చేసియో యనఁగ బూనికసాలికెగండుమీల బ
ల్గాలమునందుఁ గ్రుత్తు రధికం బగుకోరికమీఱఁబట్టి తా
రేలలు పాడుకొంచు మది కింపుగ నవ్వనరాశిచెంతలన్. 87

శా. ఆరత్నాకరతీరభూములు సముద్యల్లాంగలీతాళజం
బీరామ్రక్రముకప్రియాళకదళీబిల్వాహ్వకాకేతకీ
సారంగప్రముఖాఖిలాగమవితానచ్ఛాయలం దెల్లఁబ
ల్మారుం గోర్కెలవిశ్రమించుచును లీలన్ శౌరి దానంతటన్. 88

సీ. రమణీయమాణి … ములు • మేలైనహరినీలజాలకములు
విమల చంద్ర … ములు • గురుతరాంబుజరాగకుడ్యములును
సురుచిర … పాటింప వజ్రజవాటములును
మటుప … లు • భూరిగారుత్మతద్వారములును

తే. శుంభ … లతిసంతతశృంగారగరిమతోడఁ
బొ … గఁ బ్రవేశించె నగ్గజదైత్యహరుఁడు 89

క. అ … యగరు కస్తురియును బెడ్
… ములు గాంచె సుగుణశోకచోటన్ 90

చ. … శౌరి తా

క. పొంగారువేడ్కతోడ భు, జంగమరాజాంగదుండు వెసఁ గనుఁగొనియెన్
రంగత్తురంగఘనమా, తంగశతాంగములగములఁ దనరు నొకచోటన్. 93

క. చనుఁగొనె నొక్కచోట నవకాంచనరత్నసమంచదూర్మికా
ఘనతరమేఖలాటకకంకణ కంఠవిభూషణాదిమం
డననిచయంబు నెంతయుఁ బృథంబుగ నిల్పి క్రయించుచోటులం
దునఁ దుదిలేనివేడుకలతో నలనారి పురారి సారెకున్. 94

చ. ఒనరఁగ విప్రకాంతలసమున్నత దేహరుచుల్ తటిద్రుచుల్
ఘనరత వేదనాదములు గర్జితము ల్వటుహోమధూమముల్
తనరఁగ నీలనీరదంబము లంచు గృహాహిభుక్తతు
ల్యనివడి వే నటింపఁగనె బ్రాహ్మణవీథిఁ గవర్ధి యొక్కెడన్. 95

వ. మఱియు గరితురగరథారోహణాస్త్ర శస్త్రవిద్యాభ్యాసపరాయణ జనభాసురం
బులగు క్షత్రియనివాసంబులును, ధనకనకాంబరప్రముఖ సమస్తవస్తుసుందరం
బులగు వైశ్యమందిరంబులును, గోమహిషోష్ట్రఛాగాద్యఖిల పశుసమూహంబు
లగు శూద్రగేహంబులును, గంధపుష్పాక్షత ధూపదీపఫలరసాపూపహారసమేతం
బులగు దేవతానికేతంబులును, కలితమణిగణకిరణ విస్ఫారంబులగు కాంచన
ప్రాకారంబులును, ఝషకమఠకర్కటగ్రాహ మహోరగభీకరభేకానీకకుముద
కహ్లారహారంబు ప్రముఖవిశాలంబులగు పరిఖాజాలంబులును, సమంచితనూత్న
నవరత్నమాలికలగు కపోతపాలికలును ముక్తాఫలచూర్ణ రంగవల్లికాసంగతంబు
లగు విపణికాప్రాంగణంబులును, లీలానిలాసనంచారి సుందరీసందోహ సౌధ
శిఖరంబులు, నిరంతరపల్లవితకోరకిత పుష్పితఫలితలలితక్రియా ప్రమోదితశు
కపికమధుకరనిరంతరప్రకటా వరభాసమానంబులగు నుద్యానవనంబులను, గ్రమ
క్రమంబునఁ జూచుచుఁ బ్రచ్ఛన్నవేషంబునం జని మఱియు.

చ. రతిపతిపువ్వుఁదోఁట యొనరంగ భుజంగుల కొడ్డుమిాట సం
తతమదనజ్వరరింబునకు దట్టపుమందులమూట సౌఖ్యసం
హతులకు బల్కఁగాట మిరవై తగునప్పురినొక్కచోట శో
భితగతిఁ జెంది వేశ్యతతిపేఁట బుధు ల్నుతిసేయ నేటగున్. 97

సీ. చిత్రజాతుఁడు విటశ్రేణి కాసలు గొల్పఁ బూని నిల్పినబొమ్మ లనఁగఁ
జెలువొప్ప రతికాంతచే విలాసప్రౌఢిఁ బరఁగు చేమంతిపూబంతు లనఁగఁ
బొంపుగాఁ బరిపూర్ణపూర్ణిమారాత్రిల నలరారుశీతాంశుకళ లనంగ
జగము లామోదింపఁ జతురాస్యుఁ డొనరింపఁ దనరారుమించుటద్దములనంగ

తే. బాగుగామీఁటినపగడంపుఁదీగెఁ లనఁగ, । నొఱపు గలిగినతొలకరిమెఱుపులనఁగ
రూపలావణ్యయౌవనరూఢి నలరి, । యందముగ వారభామిను లుందు రందు. 98

సీ. అళులు తామరలు చెల్వారుదువిండ్లు । కలువరేకులు మంచిగంధఫలులు
కుందము లేఁగెంపుఁ బింపొందుమద్దంబులు । శీధులు శిరీషము ల్చిగురుటాకు
లలశంఖములు జక్కవలు నీలసర్పము । వ్ర్యచులు సింగము ల్వెలయుఁ గోలఁకు
లిసుకతిన్నెలు బాగసంపుఁదిండ్లనవిరు । లుఁ కరికారు కమలగర్భములును

తే. గచ్చపంబు నాసఁ గూర్చి కమలభవుఁడు, । మిగుల నేరుపు దనర నిర్మించెఁ బోలు
భూరిశృంగారకరము చేఁ బేరుఁ గలిగి, । యలరు నెమ్మించుబోఁణులయవయవములు. 99

ఆ. అతులగతులఁ బతుల నత్యుపరతులసం, । గతులచేఁ బ్రమోదయుతుల జేరి
నుతులఁ దనరురూపవతు లగువార, । సతులపొత్తులు గలరె క్షితులయందు? 100

ఉ. ఆసవపానయోషిదధరామృతపాననవోపగూహనో
ల్లాసముల న్నమంచితవిలాసముల న్మృదుగంధసారపు
న్వాసనల ర్బ్రహాసముల వావిరి నగ్గజరాజయానల
న్భాసురలీలఁ గూడుకొని పల్లవసంఘము లుందు రందఱుక్. 101

క. ద్యూతంబుల మృదుతరసం, । గీతంబుచేతమతియుఁ గేరుచు విట సం
ఘాతంబులు వసియింతురు, । చేతంబులు లేక కొల్చుచెల్వాన నెప్పుడుక్. 102

చ. మదనకిరాతతీవ్రతరమార్గణపఙ్క్తుల కాత్మ వెంతయుం
గదిసినభీతి బల్లవమృగంబులు వాగవధూప్రదేశము
లుఁ గడుదురఁగ జేరి గుబ్బచనుఁ గొండలచాటున దాఁగ రాఁగఁ ద
త్సదనములందు బెబ్బులులచాడ్పుల వేశ్యలతల్లులుండ్రొగిక్. 103

వ. అని వేశ్యవాటంబు వాటంబుగాఁ బ్రవేశించి శశిజాటుం డందుల దోటుల సెల్ల
నొక్క చోటికి రావించి. 104

సీ. బన్నసగంబులు పచ్చకడియంబు । లాణిముత్తెపుఁ బేరు లందియలును
గమ్మలు బవిరెలు గంటల మొలనూళ్ళు । రంగైనభుజకీర్తు లంగరములు
మొగపుబతీగెలు బొగడలు మావిలీ । ల్నీలంపుముంగులు ల్మేనితళ్ళములు
చెవుల పువ్వులు మంచిచేర్చుబొట్టులు । సొగసొప్పుబంగారు మొగలిరేకు

తే. లాదిగా గల్గుదివ్యభూషావళియును, । వన్నెచీరెల్లు అవికలు వలసినంతి
విత్తమును నేగ నొసఁగెనవ్వెలదులకును, । గట్టుగమి రేఁగిగారాబుపట్టిమగఁడు 105

చ. అటులనొసంగి రెుక్కగనకాంబుజపత్రవిశాల నేత్రియుం
బటుతిరకామశాస్త్రచయపారగుడై విలసిలునట్టి స

ద్విటు నొకనొక్కని నిగ్గుల వేడుకతో నొనఁగూర్చి వారిఁ బ్రి
స్ఫుటరతికేళిసౌఖ్యములఁ బూని వసింపఁగ జేసి వాసిగన్. 106

తే. కూర్మిఁ బల్లవకోటి నక్కొన్నెలకును, రనర నొనగూర్చినట్టిమాధవునిలీలఁ
గూర్మి బల్లవకోటి నక్కొమ్మలకును దనరనొనగూర్చెనయ్యమాధవుడు వెసను

మత్తకోకిల. మానితంబుగ లోకము ల్విజయముచేఁ బలుమారును
న్మాని మోహము నొంద, జేసి వినోదవైఖరిఁ గేరుర
భ్భానుకోటిసమానతేజుఁడు బాగుమీఱఁగ నయ్యెడం
దానును న్విటజగమాకృతిఁ దాల్చె నెంతయువేడుకన్. 108

చ. నెఱపుల తేటిగుంపుల గణింపఁగ జాల్చు నుసోగ వెండ్రుక
ల్నటఁ గొనగోళ్ళ దువ్వికొని నేర్పరల న్సిగవైచి యాపయిం
దఱుచున మేల్మిబంగరుపుఁ దాయెతు ల్విరిదండలుం గరం
బఱుదుగఁ జుట్టివూనెఁ జెలువారఁ శిరోంశుకమింపుమీఱఁగన్. 109

చ. నునుపగు నిల్వుటద్దముఁ గనుంగొని సన్నపుభూతిరేఖ యొ
య్యన సొగసొప్ప నెన్నుదుటియందునఁ దీరిచి చూచునప్పురీ
జనులకు సొంపుగా బొగులసంగున జంత్రిపుఁజుక్కబొట్టు నే
ర్పున నిడె నమ్మహేశ్వరుఁడు పొల్పగుమిక్కిలికంటివైఖరిన్. 110

క. గండస్థలదీధిసులకు, మెంగు విందొసగుగతి నమితతరశోభా
మండితవరకాంతినగణి దండలయుగళంబుఁ దాల్చెఁ గొమరుదలిర్పన్ 111

తే. కనకభూషణహారిలీలకాంతితతుల, తోడ జోడుగఁ గూడుక క్రీడసేయు
కరణిఁదనరెడురుచులఁజొక్కముగ మెఱయు బవిరిగడ్డంబుసొగసు తేర్పడఁగదువ్వె

వ. మఱియును. 113

సీ: మణిమయోజ్జ్వలవిభూషణము లొప్పు దాల్చి గట్టిగాఁ గటి బట్ట దట్టి జుట్టి
జిలుగుబంగరుశాల్వ నలెవాటుఁ గానించి మేదురంబుగ భూతి మేన నలఁది
సజ్జలింగము నూత్రిజన్నిదంబులు బూని రుద్రాక్షమాలిక లూర్ధ్వి నించి
గండపెండెరమును గంటలు జంగులు గిలుకుపావలును జెల్వొదరఁ దొడిగి

తే. చెలఁగి నెలవంకకత్తియుఁ జేకటారి గుఱుతుఁగ నఱుతఁ గడుమొల్లవిరిసరులును
పులయఁగొంజేతశూలంబు గలిగి గరళ కంఠుఁ డలరొందె మోహనాకారలీల 114

తే. ముదల సాదర మొనరించి పిదపఁ దన్నుఁ దవిలి పాత్రింప నయ్యవతారమునను
దాల్చు నలకేతకీగర్భ దళములనఁగ మారవైరికి వాలోయుగోరు లలరె. 115

ఉ. చెక్కులదక్కులన్ మిగులఁ జెల్వగు మోవినిఁ బంటినొక్కులం
జొక్కుల చెక్కులం బెళుకుఁజూపులఁ జెన్నగు చిన్నినవ్వులం
జక్కగ విక్కుమక్కువలఁ జక్కెర లొక్కటఁ జిల్కు పల్కులన్
గ్రుక్కున నెల్లవారలను గాముని కారవిహార మేర్పడెన్ 166

సీ. ఒకభృత్యుఁ డుదుటుమైఁ జిలిబిలినిద్దపుటద్ద ♦ మొగి బూనీడ బాగొనరఁ జూప
నొకసేవకుఁడు క్రేవ నకలంకమతిఁ జెల్వ ♦ మెఱయ నేదుపునఁ జామరము వీవ
నొకదాసుఁ డభిలాష మొదవంగఁ గపురంపుఁ ♦ దములలబువేఱు తవిలియొసఁగ
నొకకింకరుఁడు పొంక మొప్పఁ జెంతలనుండి ♦ భూషణానీకము ల్పొందుపఱుప
తే. మఱియు నొకభక్తుఁ డత్యంతమధురగీత ♦ వరము గావింప నెంతయు రభసమునను
జారుసౌందర్యరేఖాపరీతుఁ డగుచుఁ । దనరి జంగంబు పురవీధిఁ జనుచునుండె 117

వ. అట్టియెడ.

ఉ. నీరజగంధు లిందువదనీమణినిర్మితరమ్యహర్మ్య వి
స్తారతరాగ్రభాగములఁ దా రలరం జరియింపుచుండి సిం
గారము మీఱు నవ్విటశిఖామణిచెల్వముఁ గాంచి యెంతయు
న్మారవికారసంచలితమానసు తమకించి రందఱున్. 119

క. మఱియును బౌరవధూమణు । లఱుదు నమ్మిండజంగమయ్యయొయ్యా
బిరవుగఁ గడుగొనుటకుఁ ద ♦ త్తరమునఁ జఱతెంచి రధికతత్పరమతులై 20

ఉ. పేర్మిఁ బడంతి యోర్తు మకరీమయపత్రము నందమొప్ప ను
ద్దామగతిం గుచాగ్రములఁ దా నిడికొంచు వసించి యవ్విట
గ్రామణిఁ జూడఁ బయ్యెదఁ దిరంబుగఁ జేర్పక వచ్చెఁ గాన్కగా
స్వామికి రత్నకీలితసువర్ణపుబంతులు దెచ్చెనో యనన్. 121

ఉ. ఒల్లెచెఱంగుపై సడలి యుర్విపయి న్నటియింప లీల ధ
మ్మిల్లము జాతి మల్లికలు మెల్లన నెల్లెడలందు డుల్లఁగాఁ
బల్లవపాణి యోర్తు కచభాగచలల్లలితాకలన్నయై
యల్లన నేగుదెంచెఁ గుసుమాయుధసన్నిభుఁ జూడ వేడుకన్. 122

క. నెఱిన్నొడ్డాణము గళమునఁ ♦ దిరముగ ధరించి మెఱుఁగుఁదీగెఁ గడున్ భా
సురగతి నడుమున నిడియొక ♦ హరిమధ్యమ హేశుఁ జూడ నరుదెంచివడిన్. 124

క. బాలుని బాలకుఁ బిలుచుచు ♦ లీలం గరయుగ్మ సాఁచి లేమ యొకతె య
ట్లాలింగనఁ గన వేగం । బాలింగన మొసఁగ వచ్చు టులరుదెంచెన్. 124

సీ. కమనీయసౌవర్ణ కర్ణపత్రిక్యతు । లు తళుకులేఁ జెక్కుటద్దములమీఁదఁ
జారుముక్తాహారభూరిశోభావళు । ల్పరికటవక్షోజ కుంభములమీఁదఁ
బటువైనమేఖలా ఘటితరత్నపరిభల । ఘనతరజఘనభాగంబుమీఁద

సురపనీలాభవిస్ఫురిత వేణీరుచు ♦ ల్సలలితపృథుకటి స్థలముమీఁదఁ
తే. జిఁలుగుజెంగావిపావడసిరులు మిగుల ♦ చెల్వుగలదల్లవలువపైఁ బల్విధములఁ
గలిసి వర్తింప నొకశీతకరనిభాస్య ♦ సరవి నరుదెంచె నమ్మహేశ్వరుతఁ జూడ.

మ. ప్రమథాధీశునిఁ జూడ నొక్కచెలి కుంభశ్రీకిఁ గ్రియ న్వచ్చుచో
నమర న్నవ్వు మొగంబుపై గురులు చెల్వారెం గడు న్వీడి స
త్క్రమతేందీవరవరవజ్రపుష్పనవమాఖ్యాపాళ్లసద్భ్రాపికా
సుమమధ్యంబుల సంచరించుచు మధుపస్తోమంబులో యన్గతిన్. 126

ఉ. గొబ్బున గుబ్బగబ్బి చను గుబ్బలు జొబ్బిల నబ్బురంబుగా
నిబ్బర మొప్పు చందనము నేర్పున బూసి వెలంది యొర్తు మే
నుబ్బఁగ దివ్యసౌరభము లొక్కటదిక్కులఁ జిక్కి యెల్లెడం
బ్రబ్బఁగ బాజుంగుజంగముఁ దిరంబుగఁ గన్గొనఁ జేరెఁ గేరుచున్.

సీ. ఘనలీలఁ దనరారు మనసోగ వెండ్రుక ♦ లేమెలైన సురగాజనీలములుగ
నదమలతరవిరాజన్నను ఖాంకురలు ♦ ప్రకటితమౌక్తిక ప్రకరములుగ
సతతశోభాసముంచితదంతపంక్తులు ♦ వన్నెకెక్కినమంచి వజ్రములుగ
భూరిప్రభాపరి స్ఫురదధరోష్ఠంబు ♦ రమణీయతరపద్మరాగముగను

తే. రతివధూమణిచే నూత్నరత్నఖచిత ♦ మగుచుఁ జెలువొందు చొక్కపు జిగిపసిండి
బొమ్మయన నొక్కముద్దులగుమ్మ వేడ్క ♦ నవ్విరూపాక్షుఁ గన్గొననరుగుదెంచె 128

శా. చంచన్నీల నొకర్తు నీలజదచ్ఛన్నోడురాడ్బింబమో
యెంచ న్నిర్మించినచంచరీకతతిచేనింతిపొందురాజీవమో
యంచు న్బొల్పఁగఁ జాలి మోముపయి జెల్వారు తలశ్రేణి న
ర్తించ న్నెలగఁ ళుం గనుంగొనుట కేతెంచె న్నిరుల్మించగన్. 129

చ. సకియ యొకర్తు నూపురులసన్మణి కంకణకింకిణీధ్వను
ల్ప్రకటగతిం జెలంగఁ బరిభాసితనవ్యసువర్ణభూషణా
ప్రకరము లుల్లసిల్ల నలపల్లవశేఖరుఁ జూడవచ్చె ద
ర్పకకరముక్తమై సరవిఁ దర్వెడుజొక్క పుడేదయా యనన్. 130

సుగంధి,—ఈగతి న్ద్విరేఫవేణులెల్ల సంతసంబుతో
వేగ నేగుదెంచి యంత వింతకాంతి నెరితయు
న్బాగుమీఱినట్టి మేటిపైఁడిగట్టువిల్తునిన్
యోగినాథుఁ జూచి రాగయోగ మొప్పనొక్కటన్. 131

ఉ. అంగన లెల్ల వేడుక ననంగశరప్రతిమానభంగది
వ్యాంగుని నభ్భుజంగుని ప్రియంబున నీక్షియఁజూచి జాళువా
బంగరుపళ్ళెరంబులను బాగుగ రత్నము లుంచి హారతు
ల్పంగతితో నొసంగి సరసంబుగ సేసలు చల్లిరంతటన్ 132

ఉ. అద్దిర వీనిచల్వము జయంత ధనేశకుమార మారుల
న్బద్దయుఁ గెల్వఁజాలు ధరణి న్వెలసిలెడు మేనితేజమా
పొద్దునకున్నమం బనఁగఁబోలు నయారె విలాసలీల నో
యుద్ధియులార రెండు కనుముద్దులు గల్గె ననమ్మ! సారకున్. 133

సీ. పొడలేకుఁ గాదనుతు మెరుఁగుంపు సదలించు: ♦ బరికింప వీని వెన్నెరుల కాంతి
తొగలరాయనితోడఁ దులయౌ లనఁగవచ్చు ♦ మొనసి వేడ్కను వీనిముద్దుమోము
జెలిదమ్మి శుకులఁ బలుమాఱు నిరసించు ♦ యమణిరో! వీని నేత్రముల చెల్వు
తళతళ మెఱయు టద్దముల నేలు ♦ లీలతో వీని కపోలయుగము

తే. వెలయుతిలపుష్పమును గేరు వీనినాస ♦ వింత యగుసింగిణీనిండ్లు వీని బొమలు
కొల్లలుగ మొల్లమొగ్గలఁ గొడుగొను ♦ నెంతయును బంతమును వీని దంతపఙ్క్తి 134

క. నెలఁతా! పున్నమ చందురు ♦ వెన్నెల తా సరియగునె పోల్ప నేటికి నీచె
ల్వాల రెడునగవుం దను న్నను ♦ [illegible] కలకన్సరియె చిలుకపలుకులు ధాత్రిన్. 135


గీ. కంబుసన్నిభమైనగళంబువాఁడు ♦ యిమ్మమీఱు విశాలపక్షమ్మువాఁడు
రమణఁ బొడవగు బాహుదండములవాఁడు ♦ తొడరిసింగంబు గెల్చు నెన్నడుమువాఁడు

ఉ. తమ్ములఁ గేరుపాదలసితమ్ములవాఁడు నవీనబంధుజీ
వమ్మునఁ గెల్చు మోవి చలువమ్మను గల్గినవాఁడు పేర్మిఁ జొ
క్కమ్మునఁ గమ్మవిల్తు నకకమ్మ [illegible] లీలతో
నమ్మక చెల్ల! వీఁడు సుదినమ్మున [illegible] చోద్యమో? 137

సీ. ఎమ్మెమీఱఁగ [illegible] ♦ భావింప నమృతంబు సేవ గాదె?
పొంపొంద వీనితోఁ బొందొనర్పుట వేడ్క ♦ కలకల్పభూజాశ్రియంబు గాదె?
లీల వీనిని గౌగిలించుట నిగ్గని ♦ యిచ్చు నిష్టానుభవము గాదె?
వల నైన చెల్వముఁ బనిపూని [illegible] ♦ దలఁపఁగ నణిమమత్వంబు గాదె?

తే. కుసుమశరకేళి నీతోఁ గూడియుంటఁ ♦ బ్రకటితం బగు సామ్రాజ్యపదవి గాదె?
యిమ్మగా స్వర్గలోకసౌఖ్యమ్ము వేఱె, ♦ కోరవలయు నె వీఁడు చేకొనియె నేఁ? 138

ఉ. కొమ్మరొ! మోము ముద్దుకొని కోరికఁ జెక్కులు గోటమీటి చె
ల్వమ్ముగ నెంతయున్ గళరవమ్ము [illegible] మీఱఁగఁ బూని తేయల్


శ్రీరస్తు.

రాజశేఖరవిలాసము.



తృతీయాశ్వాసము.

శ్రీమత్కామితజనసుర
భూమీరుహ! భుజగవరవిభూషణ! సుగుణ
స్తోమ! హిమాచలకన్యా
కోమలముఖపద్మభృంగ! కుక్కుటలింగా 1

వ. అవధరింపుము నైమిశారణ్యమహర్షులకు నిఖిలపురాణవ్యాఖ్యానవిఖ్యాతుండగు సూతుండిట్లనియె. నట్లు జగన్మోహనాకారుండగు నవ్విటజంగమేశ్వరుండు తన మందిరద్వారంబునకు వచ్చు టెఱింగి భల్లాణుండు.

చ. ఎదురుగ నేగి యాగురుజనేశ్వరుఁ గాంచి నమస్కరించి స
మ్మదమునఁ దోడితెచ్చి సువమం బగుపీఠకమునుంచి శోభన
ప్రదముగ నర్ఘ్యపాద్యములు భాసురలీల నొసంగి వేగ త
త్పదసలిలంబు మూర్ధమునభక్తిని జల్లుక నిల్చి యుండినన్. 3

క. నెతి గత్పాలయంద ♦ త్యురుకాంతుల దనరుభూతి యొక్కింతి కరాం
బురుహమున బుట్టి యోగీ ♦ శ్వరు డానృపునుదుట నిడెన సరవి నతండున్. 4

ఉ. పావనమయ్యె మద్గృహము పక్వము లయ్యె దపోవిశేషము
ల్పావిరి వృద్ధిబొంది జెలువంబగుకీర్తియుఁ బూని యర్థివై
నీవు మహానుభావుఁడవు నేఁ డరుదెంచుటఁ జేసి వేడ్కనో
భావజరూప! పూర్వకృతభాగ్యవశంబున మాకు నియ్యెడన్,

క. గురులింగ మిమ్ముఁ గన్గొని ♦ పరితోషము నొంది మది శుభస్థితిఁ దనరెం 5
బరమేశ్వరుఁ డిప్పుడు స ♦ త్కారుణం బ్రత్యక్షమైన కైవడిమీఱన్. 6

సీ. ఎందుండి యిచటికి నేగుదెంచితి రిట్టు ♦ మునిచంద్ర! సౌందర్యమూర్తి దనర
నీమోవిపంటుగంటు లేచెక్కుగవతీరు ♦ లేచిన్ని వెన్నెల నెన్నగవు

లీముద్దుమనుబల్కు లీబిత్తరపుఁజూపు • లీవలిపపుఁజెక్కు లీయొయార
మరయంగ మీకె భాసురలీలఁ దగునయ్య • మఱి యెందునైన నీమహిమ గలదె?
తే. నాఁగ నాశంభుఁ డప్పు డానందమొదవఁ
జేతులార జేవి నవ్వియుఁ జెలువు మెఱయ
నట్టివిటచిహ్న మేర్పడ నిఖిలజనులు
వినఁగ నెఱజాణ యగుచు నిట్లనియెఁ బ్రీతి. 7

సీ. జననిగర్భంబున జనియించినట్టి త • త్ఫలమెల్లఁ దెల్పెద నలర వినుఁడ
జారుఁడై సతతంబు వారకాంతలతోడఁ • గామకేళులయందుఁ బ్రేమఁ గూడి
కొమరొప్పు నింతుల గుబ్బచన్నులమీఁదఁ • నరిచుజేఁ యిడుకొని విమలశయ్యఁ
బవళించి సుఖలీలఁ దవిలియుండినఁగాక • కోరికలెల్లను గుదియఁబట్టి
తే. కలలఁ దమణులఁ గామించి కనితుఁ డగుచుఁ
బెరిగి పంచేద్రియంబులు బిగ్గబట్టి
తియ్యవిల్కానిబారికి నొయ్య నొరిగి
తిరుగుచుండిన ఫలమేమి సిరుల కరయ?

క. మానులఁ దవిలియున్నను • మానుగ నిహపరము లొదవు మనుజులకెల్లన్.
గానల భూముల దిరుగుచుఁ • దానములు జపంబు లేల తెగ నొనరింపన్?

సీ సరవి ముత్తోవదిమ్మరిఁ దలచుకొన్న • కరిదైత్యమథనుండు కామి గాఁడె?
కొమరొప్ప మోహించి కూతుఁ నిల్లాలిగఁ • జైకొన్న పరమేష్ఠి గామి గాఁడె?
కూర్మిఁ బదా ర్వేలగొల్ల ప్రాబోణులఁ • గలసినవెన్నుండు కామి గాఁడె?
గౌతమమునిపత్నిఁ గడఁగి వరించిన • గట్టులపగవాఁడు కామి గాఁడె?
తే. కోరియాచార్యభామిఁ గూడినట్టి
కైరవాప్తుండు మిక్కిలి కామి గాఁడె?
కామి గాకున్న యట్టియస్థలితుఁ డెవఁడు
కామి గాఁడేని నిర్వాణకామి యగునె?
గీ. అదియునుగాక కామశాస్త్రియందుఁ
గామి గావచ్చునని పల్కుకతన నిటు
నలర విటజంగమాకృతి దాల్చి యేను
నలర వెలయాండ్రభక్తుల నడిగికొనుచు. 11

క. భోగింతు నెల్లవేళల • బాగొప్పెడు కామశాస్త్రపద్ధతి వెలయన్
శ్రీగల్గుట కరయఁగ ఫల • మీగతి సుఖియింపవలదె యింపలరారన్? 12

గీ. నీకు నీవేళ నొకకాసు లేకయున్న
నిదిగొ నాచేతికాసైన నిచ్చి వేగ
వెలపొందితిని దెప్పింపు మరల నిదియు,
వినఁయ గాదేని శపథంబు విడువుమిపుడు. 28

ఉ. వాహనము లనేకంబులును వారణము లున్మదవు స్థానంబుల్
గేహములు న్బురంబులును గేవలరత్న విభూషణంబులున్
సాహసవృత్తితో నొసఁగి చాలఁ బ్రియంబునఁ గూర్చియుప్పుడు
ద్రోహము సేయుకంటె నొకవారవధూటి నొసంగ రాదొకో? 29

చ. అనుడు దినేశవంశశరాంబుధిచంద్రుఁడు యోగిచంద్రునిం
గనుఁగొని యోమహాత్మ! తగు కార్య మెఱింగినరీతి విన్నవిం
చినపని గాని లోభమునఁ జెంది వచించుట గాదు మీరలిం
దున గలుగంగఁ బాడియె? బుధుల్ క్షమసేయరె తప్పుగల్గినన్?

క. కావున మీమది కింపుగ ♦ వేవేగ వలంతి యైనవేడుక నెత్తెన్
తావించెదఁ గైకొను మో ♦ భావజనిభ! యనిన నతఁడు ప్రమదముతోడన్. 31

క. అటులేని తెలియవిను మొక్కటి ♦ భూతలనాథ! వారకాంతవిధము ప్ర
స్ఫుటగతిఁ జెప్పెద జంగమ ♦ విటుఁ డని యెన్నక కడుఁ బ్రవేకము మెఱయన్! 32

సీ. సంపూర్ణపూర్ణిమాచంద్రబింబద్యుతిఁ ♦ బెద్దయు నిరసించు ముద్దుమోము
చిరిదమ్మిరేకుల నెఱిఁ బరిహాసంబుఁ ♦ గావించునిడువాలుఁ గన్నుదోయి
బింబికాఫలకాంతిఁ బేర్మిమీఱ జయింపఁ ♦ దివిరెడు సొబగైన తియ్యమోవి
మేలిబంగరుబొంగరాల లీలల సేలఁ ♦ జాలినకఠినంపుఁ జన్నుగవయుఁ

తే. గొదమతుమ్మెదుపుల గదుముకురులు
కరికరంబుల కెన యనఁ బరగుఁదొడలు
గొప్పపిఱుఁదులు నల్పమై యొప్పుకౌను
పృథ్వినాథ! గభీరనాభియును గల్గి 33

తరల— మొలకనవ్వులు వాలుజూపులు ముద్దుగుల్కెడుపల్కులుం
దళుకుఁజెక్కులు హంసయానము తమ్మితూండ్ల జయింపఁగాఁ
గలభుజంబులు కంబుసన్నిభకంధరంబును గల్గి తా
పలచియు న్వలపింప నేర్చిన వామలోచన కావలెన్. 34

క. పురుషుం దలసినమీఁదట ♦ బురుషాయితబంధగతులఁ బొదువుచు వరుసన్
సురతంబు సేయ నేర్చిన ♦ గురుకుచ గాపలయు నలరఁ గువలయనాథా! 35

క. నఖదంతక్షతిచుంబన ◆ ముఖాఖిలరతప్రకారములఁ దానె కడున్
సుఖలీలఁ గలయుమునీరజ ◆ ముఖియే కావలయుఁ జుమ్మి భూపతిలకా! 36

చ. కలరవ నవ్వుకొంచుఁ దమకంబునఁ గంచెలపిక్కటిల్లఁ గాఁ
గులుకుమిటారిగబ్బిచనుగుబ్బలు పైపయి నుబ్బఁ దేనియ
ల్చిలికెడుముద్దుపల్కులును జెన్నుగ మోహముమీఱఁ గేరున
చ్చిలుకలకొల్కి గావలయుఁ జిత్తజకేళికి భూభుజోత్తమా 37

సీ. నిక్కఁజిక్కవడోయి నెక్కసక్కెములాడు ◆ చనుగుబ్బలుగమున నొవరవాని
భుజయుగం బలగమూపున లీలఁ గీలించి ◆ చెలువొప్పఁ జెక్కుఁ జేర్చి
పలుమారు గళరవంబులు మీఱి చెలఁగంగ ◆ నిమ్మగా మరునిల్లు చెమ్మగిలఁగ
కొనగోటిపోటులు లోత్స్యన మర్మము ◆ లాటువగలచే బెదరుమై వడఁకు దోఁపఁ

తే. జొక్కి బిగిగౌగులింతలఁ బెక్కుక్రియల
బ్రేమ దళుకొత్త వసియించి పిదపనుపరి
సురతమున బ్రౌఢయై సేయుసుందరాంగి
కావలయుఁ జుమ్మి ధారుణీకాంత యిపుడు.

వ. మఱియును.

సీ. ధనగర్వమునఁ బల్లవునిఁ దృణీకృతలీల ◆ ఱనిసేయని వెల్లుకత్తె గాక
కలహించి వేడుక కాని నెంతయు ◆ నెగ్గులాడుచునుండుగయ్యాళి గాక
నెమ్మది యొరునిపై నిలిపిమారునికేళి ◆ నలరఁ దేలింపనితులువ గాక
ప్రేమచేఁ బిలిచిన, బేలయట్టులఁ బల్కు ◆ నొల్లనిమాయలబెల్లి గాక

తే. యొకనిచే విత్తమంది వేఱొకనితోడ
గలిసివర్తించుబల్దోపకారి గాక
పూని యేప్రొద్దు నిద్దురపోతు గాక
మదటయును గాక పరికింప మలిన గాక. 40

తే. విటునితోఁ గూడియున్నట్టి వెలఁది గాక
బాలెయును రోగియును గాక పాపి గాక
బేలయును గాక తిరుగుమగనాలు గాక
యున్నవాల్గంటిఁ దెప్పింపు ముర్వినాథ! 42

క. విను చిత్తిని శంఖిని హ, ◆ స్తిని పద్మిని యనెడునాల్గుతెఱగులసతులం
దునఁ బేరెన్నికయగు ప ◆ ద్మినిగావలెఁ జుమ్మి మాకు మిహిరకులేశా 42

క. శివపాదభక్తిరతయు ◆ నవికళసౌందర్యవతియు నతిపుణ్యగుణ
పరివిమలతరప్రవృత్తియు ◆ నవనీశ్వర? నిచ్చునది యిపు డెలమిన్. 33

సీ. ఘనసారమృగమదగంధసారానేక । సంతతనవ్యవాసనలచేత
ముక్తాకాంబుజరాగమరకత । నీలాదిదివ్యమాణిక్యదీధితులచేతఁ
దరుణేందుబింబసుందరదర్పణా । వళితరళిఘుపథగద్ధగలచేత
సౌవర్ణపర్యంకసంన్యాస్తమల్లికా । ద్యతులితకుసుమసంహతులచేత
తే. సరవిఁ దెలియిడ్డచందువాసిరులచేత
బ్రకటితము లగుజాలవల్లికలచేత
సొరిదిఁ జేరైననిఖిలవస్తువులచేత
నలరుకేళీగృహంబు గావలయుఁ జుమ్ము. 44

వ. అనిన నృపాలుం డిట్లనియె.

తే. అట్లె కానిమ్ము దేవ మీ రానతిచ్చు
క్రమము మీఱంగ నిప్పుడే గడనిసేని
సరలఁ దెప్పింతునని పల్కి యాక్షణంబ
కౌతుకంబాత్మ నెంతయుఁ గడలుకొనఁగ. 46

క. తలవరులఁ బిలిచి ధరణీ । తలవరుఁ డవ్విధముఁ జెప్పి తగినధనంబుల్
వలనొప్పఁగ నిచ్చి ముదం । బరలఁగ వెలపొలఁతిఁ దెం డటంచు బలికెన్. 47

వ. అంత.

ఉ. పద్మము లెంతయు న్నొనబగుఁ బాసి వెస న్ముకుళింప విస్ఫుర
త్పద్మములందు భూసురులు తత్సమయక్రియ లాచరింపఁగా
పద్మము మీఱువార లగుపామజయానలకెల్లఁ జాలవ్రా
త్పద్మము లుల్లసిల్ల రవి పశ్చిమవారధిఁ గ్రుంకె నత్తఱిన్. 49

సీ. కరమొప్ప సాంధ్యరాగము మీఱె । చెల్వారు నంధకారము పర్వె నఖిలదిశలఁ
జుక్కలాకసమునఁ జక్కనొడ్కొటుకుండె । ముదముతోఁ దొగలఱేఁ డుదయమయ్యె
జ లకెల్లను బ్రీతి యొనర వెన్నెలయొప్పె । లలిఁ జకోరములు కోర్కెలఁ జెలంగె
నళిని తాఁ దలవంచె నగియెను గుముదిని । కోకంబు లెడబాసి కుందె మదిని
తే. మరుడు వెడవింటవిరితూఁపులగము బూని
యేపుదనరారవిరహుల నేయఁ దొడఁగె
సతులకుఁ బురుషులకుఁ బరస్పరవిలాస
రసము చిలికెడుపలుకు లి ... డు.

సీ. ముత్యాలతాటంకములు గొమ్మ ... సగం బిదే సన్నుతాంగి!
భుజకీర్తులివె చూడు గజరాజ ... మిదిగో మహోత్సలాంకి?

కరకంకణంబులు వైకొమ్మ హరిమధ్య । చేర్చుక్క బొట్టిదె చిన్నలాఁడి!
మొగపులతీఁగ చెల్వుగఁ బూను శుకవాణి । నేవళం బిదెరమ్మ నీలవేణి?
తే. రత్నహారంబు లివె యొదురాజవదన
వన్నెచీరలు గొనుచు సౌవర్ణవర్ణ!
గంధసారంబుఁ బూయుమ మోకంబుకంఠి
యనుచు దుద లేనికోరిక లాత్మ నరల.
ఉ. పల్లవులెల్లముగ బల్లిదులై కడు మంచివస్తువు
లొల్లలుమీఱఁ బట్టుకొని యూరిమితోఁ బఱతెంచి వారసం
ఫుల్లసరోజనేత్రిలకుఁ బొందలరార నొసంగ వేడ్క రం
జిల్లఁగఁ బెక్కువలఁ జెంది సుఖింతు రనేకలీలలన్. 52
క. తలవరు లయ్యెడ నర్థము, । లలఘుగతిం గొనుచు సరగ నంచితకాతూ
హలమానను లగుచు న్వే, । శ్యలగృహముల కరిగి పిలువసాగిరి వరుసన్. 53
సీ. రమ్మ పద్మావతి! గావె చింతామణి! । రా జగన్మోహినీ! రాజరేఖ
రమ్మ చకోరాక్షి! రా పుష్పమంజరీ! । రావె లీలావతీ! రత్నపుత్రి
రా సుందరాకార! రమ్మ కైరవగంధి । రావె బింబాధర! రమ్మ భూమ
రావె కోకిలవాణి రా సరోజదళపాణి । రా మధువ్రతవేణి రమ్మ తరుణీ?
తే. రావె నారీశిరోమణీ రమ్మ రమణి!,
రమ్మ నవచంద్రికాహాస! రాజహంస?
యనుచు వేవేగ నింటింట కరిగి యిట్టులు,
దలవరులు వారకాంతల నలరఁ బిలిచి 54

క. ధనములు మణిభూషణములు, । ఘనతరచిత్రాంబరములు గలపంబులునుం
గొనుఁ డివె విటజంగమునకు, । బడివడి నిద్దరకు నిపుడు ప్రియదమునన్. 55
తే. వనజముఖులార! ధారుణీ వరునియాజ్ఞ,
యిట్లు కావున మనలకు యీక్షణంబు
వలసినంతధనంబును వరునఁ గొనుచు,
వేగముగ రండు జంగమవిటునికడకు. 56

వ. అని పల్కుటయును. 57
సీ. నెఱజాణఁ డొకఁ డింట [illegible] రాఁ గూడదనె నొక్క రాజవదన
కోడెకాఁ డొకఁడు ద[illegible] వదలనీఁడనె నొక్క వాలుగంటి

మిగులఁ గూరిమిచేయువగకాని నెడబాయఁ । దగదు రాననె నొక్క చిగురుఁబోఁడి:
పల్లవుఁ డొకఁడు దప్పకకేళికీవేళఁ । గాచివాఁ డనె నొక్క కంబుకంఠి

తే. ననుపుకాఁ డొకఁ డాసించి వినయలీలఁ,
దవిలి యున్నాఁ డరయ నొక్క ధవళనేత్ర
విటశిరోమణి యొకఁ డిలు వెడలనీక,
దంట యై యున్నవాఁ డనె దంట యొకతె. 58

ఉ. మిండనిఁ బాసి రాఁదనగదు మిన్నక పొండనె నొకచరేమ చె
ల్వొండిదె చూడుఁ డట్లగదిలో నియతం డనె నొక్క ామ భూ
మండలిఁ బేరు గల్గుసుమనుం బగు మేలిపసిండిసొమ్ము లీ
తం డొసఁగన్ గడించిన ధర్మము గాదనె నొక్క భామయయున్. 59

తే. ఇట్లు చెలులెల్లఁ దమవిధం బెఱుఁగఁ జెప్పి,
గంధుఁ గొందఱు ప్రోషలానిందుముఖులు
మందమధురోక్తు లలరార మనవేళ,
కింకరుల కిటు పలికిరి నింకలేక. 60

క. నినుఁ డెఱిగించెద నెంతయుఁ, । బనివడి గణికాజనంబు పద్ధతులెల్లన్
వినయం బలరారఁగ నోఁ । ఘనులార! సవిస్తరంబుగా నిఁక మీకున్. 61

తే. విటుఁడు లేనిరేయి వేదన నొందుచు,
నిదుర కంటి కెఱుఁగ నేరకుండి
కా పొసంగునట్టి కడజాతివాఁడైనఁ,
గల్గ గోరు వారకాంత మదిని. 62

సీ. కడు గురూపిని నైనఁ గందర్పవిభుఁ । డంచు నభినుతి యొనరింతు లరఘులీల
నంత్యజన్మని నైన నమలవంశజు డంచు । బలుక్కదు రెంతయుఁ బ్రోధి దనర
నతిమూషిమానసుం డగుమానవుఁ డైన । సరసుఁ డటందురు సరభసమున
బ్రహ్మహంతకు నైనఁ బరమధార్మికుఁ । డంచు గణుతింతు రెపుడును గ్రిమముతోడ

తే. నెన్నఁ గల్గినఁ నీతిహీను నైన,
దవిలి సద్వక్తనుం డండ్రు తమకు నొక్క
వీసమైనను గానైన వీడె మైనఁ,
జేతి కొసఁగినవాఁ సెలచిగురు బోండ్లు. 63

ఉ. చిన్నెల వన్నెల న్వగల జిత్రవిధంబుల ముద్దుమాటలన్
వెన్నెల నెన్నునవ్వులను వేమఱు బిత్తరివాలుఁజూపులన్

సన్నల సైగల నిమ్మగుల జాణతనంబున వారకామినుల్
చెన్నగఁ బల్లవ ప్రీతిచేత ధనంబులు గోఁతు రెప్పుడున్. 64

సీ. ఒకమాఱు పయ్యెద నోరగాఁ దొలఁగించి । సవరించు జిగిగుబ్బచన్ను లలర
నొకమాఱు సోగవెండ్రుకల బన్నసకొప్పు । సడల జల్లున విప్పి ముడుచుచురల
నొకమాఱు మణిమయప్రకటభూషణములు । వదలించి తిరుగంగఁ గుదురుపఱుచు
నొకమాఱు నవ్యహాక్తికి మణిహారము । లొక్కనగోటఁ జెక్కుల గ్రిచ్చితివియు
తే. జెలఁగి మతియు శృంగారచేష్ట లలర,
గేరుచుండును బెక్కువిహారములను
సొబగుమీఱెడు వగకానిఁ జూచినపుడు,
మరులు కొల్పు వెలయింతిమహితగతిని. 65

చ. పొడుపుగ నిన్నుఁ బాసి యొకపూఁటసహాయుఁగ నుంచు నెంచుచో
వలపుగ నీవు నల్లటుల వంచన సేయఁగఁ బాడియే యిటుల్
దలఁపఁగ నీతియే యనుచుఁ దక్కుచుఁ జొక్కుచు నిక్కవంబుగా
వలచినయటు మాయలను వారధి భ్రమించుఁ బల్లవున్. 66

చ ధనము లవేల పో యిపుడు దాసియునైన గడించు నీక్రియన్
ఘనముగ మాకు నీచెలిమి గల్గుటయే పదివేలటంచుఁ జె
న్నొనయుపుమాట లాడుచును వేడుక కానిఁ గరంగఁ జేసి యొ
య్యనవిభవంబుఁ గొంకుగణికాంగన లెంతయు నేర్పుమీఱఁగన్. 67

క. వలచినవానికిఁ బడఁతియు, । వలచినచందమువఁ దోఁచెఁ వదలదు గాకం
దులకైన వెలపొలంతికి । వలపును గనకంబునకును వాసన గలదే 68
వ. అదియునుంగాక.

సీ. పల్లవవ్రాతంబు వాలిబల్లా కాసి । ప్రకటితోద్యన్మద్యపాననిరత
గురుతరానేకదుర్గుణగణాలంకార । సకలమాయావాదజననసీమ
భూరికోపవికార పూరితనిజచిత్త । కఠినవాక్యక్రియాగ్రధితరసన
ధర వనీతులకెల్ల గుఱుతుమీఱిననావు । దానధర్మదయావిధానహీన
తే. శాకినీభూతభేతాళ సమదదైత్య
భీకరాకార విలయగంభీరనినద
సుమశరారామమార్గ భాసురసమగ్ర,
లగ్నకంటకయుతవల్లి లంజెతల్లి 70

సీ. కుఱుచలై తెలుచుగా నెఱిసినవెండ్రుక ♦ లొప్పుమీరఁగ దువ్వి కొప్పు[illegible]డిచి
యిలఁ బ్రాఁతచెప్పుటట్టలఁ బోలి వ్రేలాడు ♦ కుచముల అవికచేఁ గుదియ బట్టి
తొడిగినకుబుసంబువడువుల [illegible]డతి ♦ తేర్పడియెడునాడలిపైఁ బసపు రాచి
యెలుగుతోలును మీఱి యెంతయు ♦ మాసిన నెద్దపుట్టము చాలఁ బ్రీతిఁ గట్టి

తే. బొరుసునొసటను జంద్రింపుబొట్టుబెట్టి
యడుసుకన్నులఁ గజ్జలం బదర దిద్ది
బోసినోటను దమదంబు పూని యిటుల,
విటులఁ బలుమాఱు నగఁజేయువృద్ధవేశ్య. 71

తే. పద్మ మయినను దగుమహాపద్మమయిన,
శంఖమయిన న్రాసంగిన బాలకుండి
ధనదు మెచ్చ దొకింతైన దనకుఁ గల్గు
విత్తమంతయు నీకున్న వేశ్యజనని. 72

క. వసన ద్రాగినపుణుఁగుకిర్య[illegible] స్వసువక్ష తగఁ బ్రేలుకొంచు వేశ్యాంబ కడం
బిసరేఁగి బూతులాడు, న్బసగల్గినయోగి యడఁగఁ బలవతతులకా. 73

ఉ. ఆకులు పోఁకలు న్మణులు హారములుం గ్బహుగంధసారము
లొక్కలు రూకలు న్మదిని గోరినయట్టి సమస్తవస్తువు
ల్ప్రాకటమొప్ప మాయలొగిఁ బన్నిభ్రమించుచు నేర్పుమీఱఁగాఁ
జేకొనుఁ బోవిటావళులచే గణికాంబ విచిత్రవైఖరిన్. 74

గీ. మిండఁ డొక నాటిరేయి రాకుండెనేని
గాసువీసంబు చేతికి, గలనంగు
కించుకేనియు నిదురఁ బోనీదు కూఁతు,
గడునవ్వాబోఁడి యవ్వ పెక్కించుచుమువ్వ

వ. ఇట్లుగుటంజేసి పలవవిరహిత యైనవేశ్య విూ రిచ్చుధనంబుఁ గొని [illegible]
డవు రాకుండనే యా యథార్థంబుగఁ బల్కినవిని. 76

క. నమ్మక నృపభటు లతిశీ, ఘ్రమ్మునఁ గ్రమ్మకొని సకలగణికాజనదే
హమ్ములు నిమ్మగ దూఱి ము, దమ్మన, పరికించుకొనుచుఁదగదచ్చో[illegible]. 77

క. ద్యూతమధుపానమృదుసం, గీతసుసాహిత్యనృత్యకేళులచేతం
బ్రీతిఁ జెలంగుసుజంగ వ్రాతంబులఁ గనిరి చిత్రవైఖరిమెఱయన్. 78

ఉ. ఈగతి నుండఁ జూచి ధ[illegible]పాలికిఁ జారు లెంతయు
న్వేగమ చేరి తద్విధము[illegible]ఱుంగ జెప్పిన

న్భోగము చానఁ జేటికిటు బొంకుట బల్కుట మీ కొకింతయు
న్బాగగునే యటంచు నరసాలుఁడు కోపము మీఱఁ జూచుచున్. 79

క. ఉన్నంత పౌరుగులెల్ల, ◆ యున్నగినదూతలెల్ల గొబ్బున నపుడే
ఖిన్నత మీఱఁగ నటు వనె, ◆ విన్నప మొనరింప ధరణివిభు డవ్వేళన్. 80

ఉ. ఎక్కడఁ జూచినం బురి నొకించుకయు న్నెడలేక యెప్పుడున్
లెక్కకు నెక్కుడై గడనలేమలు కాచుకయుండు రిప్పుడే
దిక్కున నొక్క వారసుదతీమణి కల్లకయుండు టెంతయున్
మిక్కిలిచోద్య మంచు మది నిల్వక దిద్దున లేచి యత్తఱిన్. 81

క. నల్లకొలు ముసుంగిడి, ◆ యెల్లజనంబులను డిండి యింపొంద మహీ
వల్లభుఁడు తానె చనియె మ, ◆ హోల్లాసపువేశ్యవాటి కున్నతలీలన్. 83

ఉ. భీముఁడు భూవరుం డిటులఁ దీవ్రగతిం బని తద్గృహంబులన్
సోరణగండ్లపద్ధతులఁ జూడఁ దొడంగె విచిత్రలీలల
న్నేరుచుఁ గోరికన్ మదనకేళులఁ దేలుచు నుండువారలన్
భూరిసుగంధపుష్పమణిభూషణధారుల నిర్విచారులన్. 83

వ. ఇట్లు చతురశీతిబంధనఖదంతక్షతపరిరంభణాద్యనేక కామశాస్త్ర ప్రకారంబులం దవిలి క్రీడించుచున్నం గాని శివశివేతిమంత్రంబును బఠించుచు విఫలప్రయత్నుం డై ధాత్రీవల్లభుండు తనమనంబున వితర్కించె. 84

క. చారులు చెప్పినవిధ మిపు ◆ డారయ దథ్యంబ యయ్యె నవ్వీటువరు నిం
కేరీతి నొసఁగఁ గల్గుదు ◆ వారవధూమణిని వ్రతము వడి నిల్పుటకున్ 85

క. వెలపొలఁతి గల్గనందున, ◆ నిలయేలెడురాజు నను నెవ్వతె నైనం
బసిమిం దెప్పించిన నది, ◆ కలుషంబులకెల్ల మొదలు గాదె తలంపన్. 86

చ. కడునడురేయి యయ్యోనని కల్లరిజగము కోపదచిత్తుఁడై
కడి నందలించి పల్కునొకొ? వంచనమీఱ వ్రతంబు మీఁదట
న్విడువఁగ బోలునో భువిని విశ్రుతమౌ నపకీర్తి నొందఁగా
బడునొకొ! నీలకంధరుని భాశ్వదనుగ్రహ మెట్టు లున్నదో

తే. వేశ్య నొసఁగెద నని మున్ను విశ్వసింప
బలికి యిపు డేల్లు బొంకుమఁ బాడిదప్పి
మహి ననత్యముకన్న గల్మషము క
నేటు సేయంగ మానవకోటులకు

తే. మును హరిశ్చంద్రముఖ్యు లౌమనుజపతులు
నిత్యసత్యవ్రతాచారనిపుణు లగుటఁ
గాదె చిరకీర్తి సకలజగంబులందు
జెంది నిర్వాణరాజ్యాభిషిక్తులైరి 89

క. కరి హయ భట రథ శిబి కాం । బర ధన మణిభూషణాదిబహువస్తువు లి
ద్దర నెన్నఁగ సతతంబులె । తిరముగ సత్కీర్తిదక్క ధీరాత్మలకున్. 90

క. మును దీక్షయొసఁగువేళను । ఘను డగుగురునాథుఁ డెంత కాదనినన్
విన నొల్లక వ్రతభంగం । బొనరింపఁ దలంచు టిప్పు డుచితం బగునే! 91

క. అదిగావున నవ్విటునకు । గొదుకక పట్టంపుదేవి నొసఁగి ధరిత్రిన్
విదితం బగుశపథము కో, । విదు లెన్నగ నిల్పికొనుట విహితం బనుచున్, 92

చ. అవనితలేంద్రుఁ డెంతయు రయంబ గృహంబున కేగి సంతత
ప్రవిమలశీలయైన తనభామిని నొయ్యన జేరఁ బిల్చి యో
ధవళసరోజనేత్ర? విను ధర్మయుతం బగునొక్కవాక్యమున్
దవిలిసభక్తితోడ విదితంబుగ నీ కెఱుగం జెప్పెదన్. 92

చ. సరసముమీఱ నొక్కవిటుజంగము ధూర్జటిఁ బోలి నేఁడు దా
నురుతలలీల నెయ్యెడల నుండియు వేగమె చేరిన స్వభాం
తరమునఁ జూచి యెంతయు ముదంబున దీవెన లిచ్చి కోరుచున్
గుఱుతుగ నొక్కవారసతి! గోర్కె నొసంగు మటంచుఁ బల్కినన్

క. ఇయ్యకొని భటులచేతికి । నెయ్యంబున ధన మొసంగి నెఱి నొకపడుపుం
దొయ్యలిఁ దెమ్మని పనిచియు । నయ్యెడ వారలను నమ్మకతిశీఘ్రమునన్.

సీ. చని వేశ్యవాటియెల్లను గ్రమక్రమంబున । వెదుకంగ నందు నవ్వేలఁదు లెల్లఁ
బల్లవసహితలై పరిపరివిధముల । గుఱుతుకా మరుకేళిఁ గూడుచున్న
గనుఁగొని వ్రతభంగమునకు నెమ్మది! । జాల వెఱచి యెంతయును వివేకిని వని
నీకు నివ్విధమెల్లఁ బ్రకటం బలగారఁ । దెలుప వచ్చితి నతితీవ్రఫణితి

తే. నిందుముఖి యెన్నఁడు నెఱుంగ నిట్టిచోద్య
మనవుబ ఇమాయ కాఁబోలు! నైననీవు
బుద్ధితో నుత నూహించి పొసఁగ నొక్క
వాక్యమిట్లని పల్కుమా వలనుమీఱ.

క. అనుపనుజాధీశ్వరునిం । గని మృదుగోష్ఠులలరఁ గాంతామణి యి
ట్లను హృదయాధీశ్వర మును । వివవే శ్రీగళునికథలు విబుధులవలనన్. 97

చ. చిరతరలీల భక్తతతిచిత్తము లారయఁ గోరి యాళ్వరుం
డరుదుగఁ బెక్కుకాపమురఁ నహర్నిశముం జరియించుఁ దొల్లియుం
దురితవిదూరుఁ డైనచిరితొండనిళ్ళలభక్తిఁజూడఁ ద
ద్వరసుతుఁ గూరఁగా నడిగి వానికి నీఁడె మనోరథార్థముల్
తే. అవ్విభుఁడె మున్ను పొదిలె నిమ్మవ్వసుతుని
బూని చంపించుకొఱకునై పోయి దాని
నధికతరవార్ష మొప్పార నన్ను మొసర
వేఁడుకొన్నట్టిబల్మాడ్కియొకొడు గాఁడె! 99

క. అట్టిశివదేవునకు నీ ♦ పట్టున నిన్నడుగు లెంతపని సుగుణుఁడవై
యొకైన నొసఁగి శశధము ♦ గట్టిగ నిల్పుకొనగవలయు ఘనతరలీలన్. 100

మ. నను నెంతేనియుఁ బద్ధఁ జేసి నలినీనాథాన్వయోత్తంస యి
ట్లనఁగా ధర్మమె? నీవు నాపతివి తథ్యం బేను నీదాసి నిం
దనుమానింపక మీమదిం గలుగునట్లత్యంతమోహంబుతో
నొనరింపదగుగాక పల్మఱును రూపింప నింకేటికిన్. 101

క. పురుషుడు దైవం బతఁడే ♦ కరణినియోగించు నదియె కావించుట కా
కరయఁగ మఱియొందైవం ♦ దరుణుల కొక్కింతయును స్వతంత్రత గలదే! 102

క. సలలితముగ నిహపరసుఖ ♦ ములు రూఢి నొసంగి సకలపుణ్యఫలంబు
ల్గలిగించువిభునికంటెను ♦ తరుణంబోఁడులకు వేఱ దైవముగలదే!

సీ. కాంతామణులకుఁజొక్కంపుఁబెన్నిధానంబు ♦ ప్రాకటంబులారఁ బ్రాణవిభుడు
సుమగంధులకును గొంగుబంగారంబు ♦ ప్రాకటం బలరారఁ బ్రాణవిభుఁడు
కమలాక్షులకు నభీష్టము లిచ్చుదైవంబు ♦ ప్రాకటం బలరారఁ బ్రాణవిభుఁడు
చిగురుబోఁడులకుఁ జెల్వగుకల్పభూజంబు ♦ ప్రాకటంబలరార బ్రాణవిభుడు
తే. చంద్రముఖులకు బహుజన్మజ దురిత
పటలతిమిరార్కబింబంబు ప్రాణవిభుడు
పొలతులకు వెలలేనిభూషణంబు
రాజశేఖర! పరికింప బ్రాణవిభుడు.

క. వ్రతములును దానధర్మంబు ♦ లతులితగురుదేవతార్చనాదులు వినుమో
క్షితినాథ! యించుకేనియు ♦ బతిభక్తి సాటియగునె భామామణికిన్. 105

ఉ. కావున నెల్లకీరులను గర్తవు నీ వెటులానతిచ్చినం
బావనలీలఁ జేకొనర పల్కుట యొటది కాదటంచు ధా

శ్రీవరముఖ్య! నిక్కముగఁ దెల్పుము చింతర నేఁటి కిక్రియన్
భావభవారి భక్తతతిపాలిట నెప్పుడుఁ గల్గి యుండఁగన్. 106

క. అన లిని జననాథుఁడుఁ దే, దన నొందుచు నవ్విశాలధవళేక్షణ న
క్కునఁ జేర్చి వదలి క్రమ్మఱ, నవియె నమ్మది తొట్రుపడఁగ నభినవలీలన్. 107

ఉ. ఓసరసీరుహాక్షి? వినుమో కులపావని! యోవధూమణీ!
నీసరి యేరి మానినులు నేటొనరింపఁగ ముజ్జగంబుల
న్వాసిగ నేఁడు నాపలుకువాక్యము మీఱఁగ వేశ్యకాంతవై
భాసిల జంగమేశ్వరునిభావజకేళిఁ గఱంగఁజేయుమా.

ఉ. వారకయీపురి న్నెచట వారవధూమణి గల్గ
వారిజనేత్రి! నిన్నిటుల వంచనసేయక వేడ
గోరినవారజంగమునకుం దగ నీవల నెంగదా
నేరము లెన్ని కియ్యెడల నిల్పుము మద్వ 109

ఉ. నీవుపతివ్రతామణి ం నీవలనంగ
గ్రీవు డభీప్సితార్థములు పేర్చ
భావమునందు నిల్పక కృపామ
నావుఁడు బువ్వుఁబోఁడి తన 110

క. వలనొప్పనింతపనికై ష
నలబోజుఁగుజంగమునకు

తే. పద్మదళ నేత్రి! నిన్నెడబాసి యొక్క
నిముసమేనియు నోర్వఁగ నేర్చు టెట్లు
పరమసాధ్వివి నిన్నిట్లుపల్కినట్టి
తప్పుక్షమసేయుమా మది దయదలిర్ప. 116

క. ఈయెడ నింతయు నాపతిఁ, ; ద్రోయక గైకొంటి వెమ్మెతో మతి యెందేశ
నీయట్టిసుతులు గలరే, ; వేయాలులోనసైన విమలేందుముఖీ 117

ఉ. చంచల నేత్ర? నామదికి సమ్మతిగా నిపు డొక్కమాట యూ
హించి దయ న్వచింపుము మహిం జిరకీర్తుల నేళభంగుల
నించు మటం [illegible] యు నీలమధువ్రతవేణి నేరుపు
ల్మించఁగ [illegible] గని యిట్లనెఁ బ్రోడజాడలన్. 118

తే. [illegible] బు సేయుచుండి,
[illegible] ల్లదిదియుఁ
[illegible] నంగఁ,
[illegible] ర. 119

సీ. జన [illegible] ధేయుకొలువు లోకంబు లెఱుఁగ
[illegible] ంతిని బుత్రి న్గానర నమ్మి
[illegible] చుచునువాఁ గొలుచుచున్న
[illegible] నిజభక్తవరదు డైన

ఘన మైనపచ్చవికడియంబు లిరఁవుధా • బెట్టెఁ జేతుల నొక్కబిసరుహాక్షి
కమనీయరత్న సంఘటిత మై చెలువొందు • ములనూలిడియె నొక్కమోహనాంగి

తే. పాదములనందియలు బెట్టె భామయొకతె
నుదుటఁ జేర్చుక్కనిడెనొక్క సుదతిమతియుఁ
జేరుగలభూషణములెల్లఁ జేర్చి నిడిరి
రమణు లింపార నప్పు డారాజసతికి.

వ. ఇట్లగణ్య శృంగారధారిణియైయనంతరంబ. 141

సీ. ఘనసార చందనకస్తూరి కాముఖ్య • దివ్యగంధంబులు దిశలఁ బర్వఁ
గింకిణీనూపురకేళింకాలనాదము • లడుగడుగునింపుమీఱ నొక్కటఁ జెలంగ
ఘనరత్ననికరసంఘటితి మై తనరారు • నవ్యకాంచనభూషణములు మెఱయ
భూరికుంతల బణధభారంబుచే మించి • మంద మై నడకలు సుందడింపఁ

తే. శ్రీనకుచకుంభయుగళంబు పేర్మిఁ బొదల
లలితశృంగారలీలాసములను
వాసి మీఱంగ నమ్మహీశరునికడకు
నింతి యరుదెంచె మదనునిదంతి యనగ. 142

క. ఈరీతి నతులతరశృం • గారము దనరారవారకాంతయుఁ బోలెం
జేరి తనయెదుట నిలిచిన • నారీమణి జూచి ధరణినాధుడు వేడ్కన్ 143

క. ఈలలనారత్నంబీ • నీలాలక బూవినిద్రనీలజముఖి యీ
లీలావతి తగు నాఁ దన • పాలిటజంగమున కంచుఁ బ్రణుతించి వెసన్. 144

తే. భూమి విభుఁ డంతదన యంతిపురము వెడలి
నైలతఁ దోడ్కొని యరుగుచో నింగినుండి
చూచి సురకాంత లెంతయుఁ జోద్యమంది
యెల్లవారును దమలోన నిట్టులనిరి. 451

సీ. ధారుణీశ్వరుబుద్ధి పూరి మెసంగెబో • సరగ నెందుండిమో
చేరి వారాంగనఁ గోరినతటి నియ్య • గొనకొని యెచ్చట గొ
తనభక్తి చెడకుండ బడినడి వేశ్యగా • నిల్లాలిని నొసంగె ని
ముప్పదు నమవార లొకకొందఱును భళా • చాన దా

తే. డేటికి నొసంగు ముద్దియ లిద్ద ఱగుట
జేసి వారలు తమలోన జెలగి పోరు

చున్నఁ గన్గొని యిపు డిచ్చుచున్నవాఁడు
గాని నిక్కంపుభక్తి కాఁగలదె యిటుల? 186

క. ఇచ్చిన నిరవుర నొక్కట । నచ్చం బగుభక్తితోడ నర్చింపక యీ
కృత్రిమములు తెగ వచ్చుచున్ । మెచ్చక యొకకొంద రేమి మే లనువారున్ 147

చ. పురములు వాహనంబులును భూషణముల్ ధనధాన్యముల్ నవాం
బరములుఁ బాడిధేనువులుఁ బ్రార్థనసేయక జంగమయ్య యే
తెఱఁగున వేశ్యఁ గోరె నతిధీరత నట్లతఁ డింటిఁ గోరినన్
ధరణిపుఁ డెట్టు లయ్యెకొనె! దానవిపశ్చడువారుకొందఱున్ 148

క. ఇయ్యకొని వారసుందరి । యెయ్యెడలం గల్గకున్న యిల్లాని నిటుల్
చయ్యన నొసఁగుటఘనతయె । యియ్యెలపతికనుచుఁ గొంద రెన్నెదువారున్ 149

సీ. అసహాయరుహనేత్రయైనఁ గా దన కిట్లు । పతివెంట వేశ్యయై భక్తిగతిని
జనిసంత భక్తియే యనువారు కొందఱు । కట్టిగా భక్తిమార్గంబు పూని
నప్పుడే భక్తుండు చెప్పినవిధమెల్లఁ । జేసిన నిల్లాలు సేయకున్న
నదియపోచిత్తిని యనువారు గొందఱు । సతికి భర్తకు నొక్కమతియ యైనఁ
తే. గల్గు నభిమతి మిది కల్లగాదు నృపుఁడు
లీల నీజగంబునకు నిల్లాలి నొసఁగి
వారిని మెప్పించి బొందితో నరుగఁ గలఁడు
నరగఁ గైలాసమున కెల్లజనుల తెఱఁగ 150

క. అనువా రొకకొందఱునై । కనుఁగొన నవ్వేళ నృపతి । కాంతామణిఁదో
డ్కొని చని యలజంగమరా । యని సన్నిధి నునిచి యిట్టు లనియెం బ్రీతిన్ 151

క. తగుచిగురుబోఁడిఁ దెచ్చితి । నాగి మీకుఁ బరిగ్రహింపుఁ డోసామి యనన్
నగుమొగ మలరఁగ నపు డజ్జగతీపతితోడ నాగిచంద్రుఁడు పల్కెన్. 158

తే. రమ్మ భల్లాణ నిక్కంపురాజ వనుచు
...ని జాల నీమాట నమ్మియుంటి
...య్యెఁ బడతి నే నేగి యిపుడు
రాజమెంతైన మానగలదె? 153

...ఁ డను । చుం గడు నిబ్బంగి బాలఁ జూచితో తలఁపన్
... సంగతినల గారు మానసము వాయిందన్. 154

...తో నీరాకఁ । గాచుమండఁగ మూఁడుకన్నులయ్యెఁ
మేను సగమయ్యె । గిరిమూలమునఁ జందునిలుకదయ్యె

వలనొప్ప మునుపటివగ దప్పె వలపును ♦ విరిగెడు నడురేయి పరవి నయ్యె
నాకేటి కీవేశ్య నీకేటి నిజభక్తి ♦ బూటకంబులచేతఁ బొర్లెగడపి

తే. నాఁడవింతియకాక భూనాధు లెచట?
చరితములెచ్చట? ఘనదైవమణము లెచట!
నెందుఁ గొఱకానిపాలఁతుక నిటులఁ దెచ్చి
యందుకొమ్మనువా రెందునైనఁ గలరె. 155

వ. అని వెండియు నిట్లనియె. 156

తే. అనవలసి నిన్ను నిటువలె నంటిఁగాక
తెగునె వేశ్యలతోఁ బొందు తాపసులకు!
వలసితివి భూప! మాకునై యధికముగను
దీనిఁగైకొమ్ము నీవైన బూని యిఁకను. 157

సీ. అనువిటవరుఁ గన్గొని వినయోక్తిని ♦ ట్లను మనుజాధీశుఁ డనువుమీఱ
నయ్యలు మీ రెట్టులాడిన దగుఁ గాక ♦ క్షితినయ్యలకుఁ దెచ్చుచిగురుబోండ్ల
నవ్వసుగాఁ జూడ న్యాయంబు మాకును ♦ దవిలి మీకిట్లాడఁ దగునె మము?
నాకలి గొన్నచో నన్న మెవ్వరికైనఁ ♦ గలిగిన ని... ...గాదు సుమ్మ

తే. మీమదికి సంతసం బైనమీన సేత
నరయుచుండంగఁ దడవయ్యె నయ్య...
దప్పు లెన్నక కైకొమ్ము తరుణి నిపుడె
కరుణనని భక్తి నడుగుల కెరగుల... 158

క. నృపతిఁ గృపఁ జూడ యపుడా... ...మునో
తపనకులవర్య! బోయఁగ ♦ ని...

ఉ. కావలె నన్న మాత్రమున...
జీవదలాక్షిఁ దెచ్చి...
భావజుచేతి మేలిను...
జీ...

తే. చెలఁగి జగములు గెలువంగఁ దలచియిడిన
మరునిబలుసింగిణీవిండ్లు తరుణిబొమలు
కడఁక నవ్వింద్లఁ బూన్చినకలువతూఁపు
లీపయోజాననమిటారిచూపు లరయ. 163

క. చిగురాకు కెంపుబింబము । పగడంబును జెందిరరమును బంధూకము ని
మ్మగువయధరమ్ము తోడుతఁ దగునే తుల యనఁగ నెట్టితావుల నైనన్. 164

క. పలువరుస మొల్లమొగ్గల । పలువరుసలఁ గెల్వఁజాలు భామినినును జె
క్కులు తళుకుటద్దములతోఁ । గలహించుం దొమ్మిమదులను గర్వము లెందున్. 165

తే. చెలువపలుకులు గండుఁగోయిలల నేలు
నెల తచిరునవ్వు లేతవెన్నెలల నవ్వుఁ
గళికికంఠంబు నలరు భిన్న
ముగఁ గావించు నెంతయుఁ జలముమీఱ. 166

చ. పరువడి వంచితంబు లగుబాహువుమృణాళములొప్ప గొప్పలై
యఱుతను వ్రేలు మౌక్తికపుహారములంచులఁ జీరలాడఁగా
గుబుతుగ [illegible] లందిమచకుంభయుగం బలరు న్మనస్సరో
వరమున [illegible] చెలువం బగుతామరమొగ్గలో యనన్ 167

సీ. సనునల్లచీమ [illegible] గాఁరు । వళు లబ్ధివీచి కావళుల నేలు
నిసుకతిన్ని [illegible] లు । కరితుండముల నగ్గులరయు దొడలు
మెఱ [illegible] ను జంఘలు । పాదయుగ్మము కచ్ఛపములదోలు
న [illegible] కంబుల । నడలు రాయంచల దొడరి యొంచు
[illegible] నేయు
[illegible] కాంతి
[illegible] ఛన
168

[illegible] గ్రహామునదు మము! దో

తే. యొడయఁ డిప్పుడుబాలుండై యుండి పొగులు
చున్న వాఁడనఁగ్రమ్మర నువిదతోడఁ
ధరణివంశాంబునిధి శీతకరణుఁ డైన
ఘనుడు భల్లాణధారుణీకాంతుఁడనియె. 85

క. బాలుని కివ్విటపద్ధతు ♦ లేలా వల దనుచుఁ జెక్కు లిరుగడ నొనరన్
వ్రేలుముసు వేసిఘృతమును ♦ బాలును బోయుము చెలంగి బాలేందుముఖీ 86

తే. నావుఁడు లతాంగి యిట్లను భూవరేణ్య
పాలు ద్రాగఁడు కొట్టంగఁ గేలు రాదు
మూఁడుకన్నుల నలరి యున్నాఁడు చూడ
నితరులకుఁ జెల్ల దివ్వింత యినితయైన

తే. అనుడునృపుఁడింతిఁదోడితెమ్మనయొడయని
నివ్వలికిమూఁడుకన్నుల యీశ్వరుండు
వెఱ్ఱిగొఱ్ఱను జేసినన్ వేశ్యనడిగి
కొసరి మనభక్తి దెలియంగఁ గోరినిటుల. 18

క. అనుటయు బాలునిఁ దోడ్కొని ♦ వనితారత్నంబు వేగ ద్వారకము వెడలన్
ఘనుఁ డాశంఖరుఁ డంతట ♦ మునుపటితినసుఖతచందములుమానె వెసన్. 18

సీ. జడలలో మిన్నేఱు జాబిల్లుసికపువ్వు ♦ పులితోలు నునుశాలు పునుకసరలు
చేత పుమెుమ్మనవారు చిలువసూడిగములు ♦ నొసటమిక్కిలికన్ను విసపుఁగుతుక
వెలిమిడి మెయిపూఁత తెబగుబ్బ ♦ తత్తడి సగమేన గట్టులపామిపట్టి
మొగమునఁజిఱునవ్వు మిగుల గూరిమి ♦ చూపువన్నెమీ ఱెడుపాఁపజన్నిదములు

తే. నలర నలువయు వెన్నుండు నఖిలసురులు
మునులు ప్రమథులుఁ గొల్వసమోదమునను
భవుఁడె సాక్షాత్కరించెఁ గృపాసమగ్రు
డగుచుభల్లాణు నెదుట నత్యద్భుతముగ.

తే అవ్విధంబునఁ బ్రత్యక్షమైనయట్టి
యవ్విరూపాక్షుఁ గాంచి సాష్టాంగ మెుఱఁగి
ముదముతోమతిఁ గేల్దోయి మొగిచియవని
నాయకుండిట్టులనినుతి సేయఁదొడఁగె.

చ. జయ జయ నీలకంఠ! పురశాసన! శంకర ద్విష్ప్రయంకరా!
జయ జయ శాంభవీరమణ! చంద్రవిభూషణ! భక్తపోషణా!
జయ జయ దేవదేవ మదసామజభంజన! యోగిరంజరా!
జయ జయ ఫాలనేత్ర విలసద్గుణమండలన దైత్యఖండనా. 192

లయగాత్రిహి. నారదతుషారకలపారదపటీరతి శారదవిశాల తరనీరదనిభాంగా! వారణ
సురాహితవిదారణ! జగద్భరణకారణ! మహాభయనివారణ! భృతైణా! సూర!
గణనాథ! శ్రితిపారగ! జగన్నుత ఘనోరణవిభూష! రిపుహార! గరళాంకా!
సారపథవార్చిత! సుధీర? సముదంచితకృపారసపమగ్ర ఘనసారసమహాసా.

దండకము. జయ గిరీశ! సురేశ ముఖ్యామరస్తోమమాళిస్థితి స్నిగ్ధచామీక రోదగ్రర
త్నప్రియుక్తావతంసప్రభాసంచయాంచత్పదాంభోరుహా! భక్తలోకామరోర్వీ
రుహా! హారనీహార కర్పూర డిండీరమంబాగ గోక్షీర హారావళీ చారుకీర్తిప్ర
కాశా! మహేశా! కపర్దాంచితేందుప్రభామండలప్రస్ఫుటద్దివ్యకల్లోలినీకైర
వేందీవరా! ధీవరా! గ్రీవరాట్కన్యకాచారువక్షోరుహద్వంద్వతిస్తాంగరాగ
ప్రదీప్తాయదోరంతరా! సంతతోద్యత్సరోజాతాండభాండోదరా! భూరివే
దండ చర్మాంబరా! తాండవాడంబరా జంభజిద్రిశోభావిడంబోజ్జ్వలత్కంఠ
హాలాహలా! వాలఖిల్యాదియోగీంద్రహృత్పంకజేందిందిరా! సుంద రాకార!
లోకైకవీరా! సువర్ణాద్రిధీరా! భుజంగేంద్రహారా! మహోదరా! వారాశిగం
భీర! నారాయణస్తోత్రశాత్రాంచితానందచారిత్ర నీదివ్యచారిత్రముల్ శ్రీశ
వాగీశ భోగీశదేవేశులున్ వర్ణనల్ సేయఁగాఁ జాలరే నీకెంతవాఁడన్ మహా
మూఢుఁడన్ నీవు కారుణ్యభావంబుతో నన్ను రక్షింపనూహింపనీరీతిఁబ్రత్య
క్షమైనిల్చి బ్రహ్మాదులున్ సిద్ధయోగీంద్రులున్ గానఁగాలేకుండునీపాదకంజా
తయుగ్మంబువీక్షింపఁగాఁజేయుటంజేసి నేధన్యతం జెందితిన్ బూని లోకంబు
లున్ సత్పదార్థంబు గానంగలేకుండుచందాన నత్యంతమాయాంధకారంబు చేజి
క్కితిం గానఁగాలేక దైవంబు లెంచున్ వడిన్ బాలనెల్లన్ సమర్పించియుం దే
మియున్ మేలునొందంగలేకుండు రెంచన్ ఘనుల్ గొంద ఱేమైన సుజ్ఞానదీపం
బు దీపింపఁగాఁజేసి తత్వంబు నం గాంచి వాంఛార్థముల్ గొంచు నానందలీలన్
చిదానందునిన్ గొల్చి ముక్తికాంతామణిం జెంది శశ్వద్విభూతింబ్రకాశిం
చుచున్నట్టిసద్భక్తసంఘంబులంబోలె నన్నుం గృపాదృష్టివీక్షించి రక్షింపు మీ
శా! వియత్కేశ! పాపౌఘనాశా! నమస్తే నమస్తే నమః॥ 194

క. ఇచ్చెద నేవరమయినను • హెచ్చుగఁ బ్రార్థింపు మిప్పు డిమ్ముగ మాతో
నెచ్చటనైనం దుల యన • వచ్చు నిజం బైనభక్తవరు లిటు గలరే? 195

చ. అడిగిన లేదటంచు విడనాడక నీదగుభక్తి చక్కఁగా
గడుఁ గడముట్టఁ జేసితివి కౌతుకముం జెలువార మేలు నీ
పడఁతిని వారకాంతగను బ్రోధి నాసంగితి వన్న సంశయం
బుడుగుము ధారుణీతలవరోత్తమ! నిక్కము మానసంబునన్. 196

తే. సుతుడనై యుంటి నీకిపు డతులితముగ
జనకుఁడవు నీవు నీసతి జననిమాకుఁ
దిరముమీఱంగ నమ్మమాదేవితోడ
సాటిసుమ్మిధరిత్రిశ సేటుసేయ! 197

చ. అని కృప!జేసి శంభు డపు డంబిక కిట్లను నో వెలంది? యి
య్యనఘులనాథుచంద మిపు డిమ్మలరం గనుగొంటె నేను వే
శ్యను వెసఁ గోర నియ్యకొని సద్గణికాంగన గల్గనున్నచోఁ
దనఘులకాంతినే యొసఁగె దథ్యముగా వెలయింతిబాగుగన్. 198

క. ఇక డింతవిరహయోగుం ♦ డితనికి మనలోన మిప్పు డిత్తమె యనినం
బలిపల్కులు తగ వినిపా ♦ ర్వతి గానిట్లనియె మిగుల బ్రిమదముతోడన్. 199

సీ. ఇందుకిరీట! నీకేభక్తవరుఁడైనఁ ♦ బ్రాణం బొసంగును భాగ్యమొసఁగుఁ
దలఁ దెంచి యొసఁగునులలిఁదనూజునిఁగూరఁ ♦ గావండియొసఁగును గానియిటుల
మానంబు దిగనాడి మానిని నీరాదు ♦ మాన మిచ్చుటఁజేసి మానవేశు
డధికశ్చలభక్తుఁ డత్యంతిసజ్జనం ♦ డితనికి మనలోక మీయవలయు

తే. పనిన శర్వాణిపలుకుల కలరె నభవుఁ
డంతయునులును బ్రిహ్మను లభినుతింప
దొంగలుముకుళింపఁబద్మముల్ తగహసింప
ధరణియుదయాద్రి నైఁదోఁచెదతక్షణంబ

సీ. దివి నప్సరోజనుల్ దవిలి నృత్యంబాడఁ ♦ గరమొప్ప గంధర్వవరులు పాడ
సకలదేవతలును బ్రికటించి పొగడంగ ♦ శుభలీల దివ్యదుందుభులు మ్రోయఁ
బుడిమి నెల్లెడలను బువ్వువర్షంబొప్ప ♦ వరులెల్లఁ దలలెత్తి యరసిమాడ
బళ్ళాణధరణీశుభాగ్యల నియుపమ ♦ ధర్మవిమాన... వేడ్క

తే. దనర నెక్కించుకొని కడు ఘనతమీ...
బూని భల్లాణుతో జగంబులునుతిం...
దనర వృషభేంద్రు నెక్కి భూతల...
భవుఁడు వేంచేసెఁగైలాసభవనమున...

సీ. అనిన నయ్యాశ్వరుం డానందచిత్తుఁడై ... దానును ఘనతతోడ
భల్లాణభూపాలుఁ బ్రిమథులలోఁ బెన... పట్టంబుగట్టిమిగుల
మంగళగీతంబు రంగనల్ వెసఁ బాడ... లు పరవి మ్రోయ
నియగడ బ్రిహ్మదిసురలు సేవింపంగ ... బులు బలసి కొల్వ

తే. రమణతోఁ దాసె గత ...
జగములన్నియు నేలుచ...

రత్నసింహాసనస్థుఁడై రాజసమున
నవిరళం బగుశుణలీల, దవిలి యుండె. 202

సీ. అనుచు సూతుఁడు నైమిశారణ్యవాసులై । యలరుచుండెడు శౌనకాదులకును
రమణీయ బసవపురాణోక్తమైనయా । బళ్ళాణరాయభూపాలచరితి
వినిపించు క్రమమున బనిమీఁకు నానేర్పు । విధమున రచియించి విమలభక్తి
దనర మీ కొసగితి దగ మీర లిందుల । తప్పుల క్షమచేసి దయదలిర్ప

తే. నిమ్మహాకావ్య మెప్పుడు నిద్ధరిత్రి
నేర్పుతో విస్తరిల్లి బుధేంద్రులెల్లఁ
బొగడ నాచంద్రతారార్క మగుచునుండు
నటులనొనరించి మముబ్రోవు మయ్యశర్వ! 203

క. నరవరునరుఁ గృతు లిడి యి । ద్ధరణిం గవివరులు సంపదలఁ బొందుదు రా
నెతి నిహపరసుఖములకై । యురుబుద్ధిని నీకు గావ్య మొసగితి నభవా! 204

క. ఈకథఁ జదివిన వ్రాసిన ♦ బ్రాకటముగ వినినయట్టి భవ్యులకెల్లన్
శ్రీకరముగ నభిమతములు ♦ చేకురగాఁ జేసి కరుణ జేయు మనంతా. 205

వ. అని యివ్విధంబున విన్నవించి. 206

క. కరతలధరితకురంగా! । చిరతరకరుణాంతరంగ! సింధునిషంగా!
కరిదనుజమదవిభంగా! గురుజనహృత్పద్మభృంగ! కుక్కుటలింగా. 207

మణి మురహరశరవర! మునిజనశరణా! ♦ సురపరవరద! కుసుమసంహరణా!
చిరతరిగుణ! విలసితకరహరిణా! ♦ పరమపురుష! నిరుపమశశిధరణా!

మాలిని. సదమలతరరూపా! సర్వలోకప్రదీపా!
ముదితబుధకలా[illegible]సత్యానుపాలా!
విదళితఘన[illegible]ద్యుత్ప్రతాపా!
కదనతల[illegible]ర్యచాపా! 209

గద్య. ఇది శ్రీమతు[illegible]ర వర ప్రసాద లబ్ధ కవితాసామ్రాజ్యధురం
ధర ఘన యశోబ[illegible]స గోత్ర పవిత్ర కూచిమంచి గంకనా
మాత్య పుత్ర [illegible]య తిమ్మయనామధేయ ప్రణీతంబైన
రాజశేఖరవి[illegible]కావ్యంబునందు సర్వంబును
త[illegible] సంపూర్ణము.

[illegible]జమండ్రి).



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA122B181
పుస్తకం పేరు	రాజశేఖర విలాసము
తారీఖు	29/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	69
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	II
లేని పేజీలు	13 TO 18 51,52 55,56 69,70 75.76
తయారు చేసినది	Soumya
పేజీలు విడదీసినది	Soumya
స్కాన్ చేసినది	Hema
పరీక్ష చేసినది	DAVEED
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good